1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health

Best for Readers

THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 26 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 27 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 26 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 27 January 2026 PAGES : 8 PRICE : 3/-

# అమరావతికి చట్టబద్ధత

**ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు**

**సంబంధిత కేంద్ర మంత్రులతో టచ్‌లో ఉండండి**

**సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ పూర్వోదయ పథకంలోకి తెచ్చి అభివృద్ధి చేయాలి**

**ఉత్తరాంధ్ర-రాయలసీమల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ సాధించాలి**

**ఎంపీలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**






**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 26)**

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లోనే రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ఈ విషయంలో ఆయా శాఖల కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులను నిరంతరం సంప్రదించాలని తెదేపా ఎంపీలకు సూచించారు. రాష్ట్రానికి ఇంకా ఏం సాధించవచ్చనే అంశంపై నిరంతరం ఆలోచిస్తూ కేంద్రం నుంచి నిధులు సాధించాలన్నారు. ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, పూర్వోదయ పథకంతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పోలవరం-నల్లమలసాగర్‌లను ప్రాధాన్యాంశాలుగా తీసుకొని ప్రస్తావించాలన్నారు. -మిగతా 2లో

## విజయవంతమైన భారత్‌తో.. ప్రపంచం మరింత సుస్థిరం: ఉర్సులా



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 26)**

విజయవంతమైన భారత్ ప్రపంచాన్ని మరింత సుస్థిరంగా మారుస్తుందని యురోపియన్ కమిషన్‌అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయెన్ అన్నారు. భారత గణతంత్ర వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావడాన్ని జీవితకాల గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో నిర్వహించిన పరేడ్‌కు సంబంధించిన వీడియోను ఆమె 'ఎక్స్' వేదికగా పంచుకుంటూ ఈమేరకు ట్వీట్ చేశారు."విజయవంతమైన భారత్.. ప్రపంచాన్ని మరింత సుస్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా మారుస్తుంది. దీంతో అందరూ ప్రయోజనం పొందుతారు" అని ఉర్సులా వ్యాఖ్యానించారు. యురోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి ఉర్సులా ఈ ఏడాది గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న విషయం తెలిసిందే. ఐరోపా సమాఖ్యకు చెందిన అగ్రనేతలు భారత రిపబ్లిక్ డే వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరవడం ఇదే మొదటిసారి.

**మోదీ తలపాగా.. ఉర్సులా డ్రెస్: ఆకర్షిస్తున్న వస్త్రధారణ**

ఈయూ నేతలు తమ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కలిసి మంగళవారం ప్రధాని మోదీ తో చర్చలు జరపనున్నారు. చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే దిశగా భారత్- ఈయూలు పయనిస్తున్నట్లు ఉర్సులా ఇటీవల దావోస్ వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందంతో కోట్లాదిమంది ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, ప్రపంచ జీడీపీలో ఇది 25 శాతానికి సమానమని తెలిపారు.

**ఇరుదేశాలది చారిత్రక బంధం: ట్రంప్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్?కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. -మిగతా 2లో


## భారత నూలుకు డ్యూటీ-ఫ్రీ సౌకర్యం తొలగించాలి: బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 26)**

బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథిగా మహమ్మద్ యూనస్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి భారత్-బంగ్లాల మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు వేగంగా క్షీణిస్తూ వచ్చాయి. మరోవైపు ఆ దేశంలోని హిందువులపై దాడులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌కు వ్యతిరేకంగా అక్కడి వస్త్ర పరిశ్రమ వర్గాలు మరో డిమాండ్‌ను తెర పైకి తీసుకువచ్చాయి. ఇప్పటివరకు భారత నూలుకు బంగ్లాదేశ్‌లో ఉన్న డ్యూటీ-ఫ్రీ సౌకర్యం -మిగతా 2లో

## చైనా అణు రహస్యాలు లీక్.. టాప్ జనరల్‌పై దర్యాప్తు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 26)**

చైనాలో అత్యంత శక్తిమంతమైన సైనికాధికారి ఒకరు వివాదంలో ఇరుక్కున్నారు. అవినీతితో పాటు కీలకమైన అణ్వాయుధాల రహస్యాలను అగ్రరాజ్యానికి లీక్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఆయనపై దర్యాప్తు మొదలైనట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ వార్త చైనా మిలిటరీలో తీవ్ర చర్చనీయాంశమైంది.

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు సన్నిహితుడైన జనరల్ జాంగ్ యూక్సియా.. ప్రస్తుతం ఆ దేశ సెంట్రల్ మిలిటరీ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా -మిగతా 2లో


## డిస్కంలకు మెరుగైన రేటింగ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 26)**

వైకాపా ప్రభుత్వంలో నిర్వీర్యమైన విద్యుత్‌రంగాన్ని కూటమి ప్రభుత్వం కోలుకునేలా చేసిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చేపట్టిన విద్యుత్ సంస్కరణల కారణంగా కేంద్రం ఇచ్చిన గ్రేడింగ్‌లో డిస్కంలు మెరుగైన రేటింగ్‌ను సాధించాయని అన్నారు. 'గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది. అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేసింది. -మిగతా 2లో

## అజాతశత్రువుల్లో వాజ్‌పేయీది ముందువరస



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 26)**

రాజకీయాల్లో అజాతశత్రువుగా నిలవడంలో వాజ్‌పేయీ ముందువరసలో ఉంటారని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలోని పాతబస్తీ కేఆర్ మార్కెట్‌లో -మిగతా 2లో

## అమరావతిలో మొదటిసారిగా రిపబ్లిక్ డే వేడుకలు... సీఎం చంద్రబాబు స్పందన

**అమరావతిలో తొలిసారి గణతంత్ర వేడుకలు జరగడంపై సీఎం చంద్రబాబు హర్షం**

**ఈ రిపబ్లిక్ డే ఏపీ ప్రజలకు చిరస్మరణీయమని వ్యాఖ్య**

**ప్రభుత్వ ఎజెండాను వివరించిన గవర్నర్?కు కృతజ్ఞతలు తెలిపిన సీఎం**

**పరేడ్, శకటాల ప్రదర్శన భవిష్యత్ ఆకాంక్షలకు అద్దం పట్టాయన్న చంద్రబాబు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 26)**

ప్రజా రాజధాని అమరావతిలో తొలిసారిగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఏడాది రిపబ్లిక్ డే రాష్ట్ర ప్రజలకు ఎంతో గర్వకారణమని, చిరకాలం గుర్తుండిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ చారిత్రక సందర్భంపై చంద్రబాబు సోమవారం స్పందిస్తూ.. అమరావతిలో మువ్వన్నెల జెండాను ఎగురవేయడం ఆనందంగా ఉందన్నారు. వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ఎజెండాను, భవిష్యత్ కార్యాచరణను గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ స్పష్టంగా వివరించారని, ఇందుకు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ట్వీట్ చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన గ్రాండ్ పరేడ్, అందంగా తీర్చిదిద్దిన శకటాల ప్రదర్శన మన సమష్టి ఆశయాలకు, భవిష్యత్ దృష్టికి అద్దం పట్టాయని చంద్రబాబు ప్రశంసించారు. ఈ వేడుకలను వీక్షించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని పేర్కొంటూ 'జై హింద్' అని తన ప్రకటనను ముగించారు.

## రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యం మనుగడ




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 26)**

రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యం మనుగడ సాధ్యమని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్‌బి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక, ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు)ల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన 'భారత రాజ్యాంగం-సవాళ్లు' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు, 'సర్' పేరుతో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియ, కర్ణాటక, కేరళ, -మిగతా 2లో

## కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి: మంత్రి నారా లోకేశ్

**ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి**

**దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ**

**కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్**

**కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 26)**

అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం -మిగతా 2లో

# అమరావతికి చట్టబద్ధత

ఎంపీలంతా పొత్తు ధర్మం పాటించాలని సూచించారు. ఉండవల్లి నివాసంలో చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై ఎంపీలకు చంద్రబాబు, మంత్రి లోకేశ్ దిశానిర్దేశం చేశారు. దక్షిణ కోస్తా రైల్వేజోన్, విభజన హామీల అమలు, విద్య, వైద్యం, జాతీయరహదారుల గురించి ప్రధానంగా చర్చించారు. రాబోయే పార్లమెంటరీ పార్టీ సమావేశాలకు జనసేన, భాజపా ఎంపీలనూ ఆహ్వానించాలని నిర్ణయించారు. "తెదేపా ఎప్పుడు పొత్తులో ఉన్నా కూటమి ఐక్యతను కాపాడుతుంది. కూటమి లక్ష్యాలకు విఘాతం కలిగించొద్దు. మీ దృష్టి కేంద్ర పథకాలపై ఉండాలి. వాటిని సాధించాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు.

**ఎన్‌హెచ్‌లు, రైల్వేలైన్ల నిర్మాణం వేగంగా సాగాలి**

రాష్ట్రంలో సుమారు రూ.లక్ష కోట్ల విలువైన రైల్వేలైన్లు, జాతీయ రహదారుల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ఇవి మరింత వేగంగా పూర్తయ్యేలా ఎంపీలు చొరవ చూపించాలని చంద్రబాబు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టులన్నింటినీ పూర్వోదయ పథకంలో పెట్టించి పూర్తిచేసేలా చూడాలని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో లౌక్యంగా వ్యవహరించాలని సూచించారు. "పోలవరం తాజా అంచనాల్ని ఇప్పటికే కేంద్రానికి ఇచ్చాం. ప్రాజెక్టు నిర్మాణం, ఆర్అండ్ఆర్ పూర్తిచేయాలి. దీనికి రూ.12 వేల కోట్లు ఇంకా రావాలి. గోదావరి పుష్కరాలలోపు పోలవరం పూర్తిచేయాలి. రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన నీటి ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదు. నల్లమలసాగర్ లాంటి అంశాలు పార్లమెంటులో ప్రస్తావనకు వస్తే రాష్ట్ర వాదనలు గట్టిగా వినిపించాలి" అని తెలిపారు.

"రాష్ట్ర అంశాలపై అవగాహనకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపీలంతా వర్చువల్‌గా పాల్గొనాలి" అని సీఎం సూచించారు. "ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వేట్రాక్? వేసేలా చూడాలి. రైల్వే నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి. ఫ్లైఓవర్లు, ఆర్?ఓబీలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు రైల్వేశాఖ సిద్ధంగా ఉంది. మీ నియోజకవర్గాల్లో అవసరాలు గుర్తించి నిధులు సాధించండి" అని చంద్రబాబు తెలిపారు.

తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పార్లమెంటరీ పక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు

**పార్టీ కేంద్ర కార్యాలయానికి విధిగా రండి: నారా లోకేశ్**

ప్రతి ఎంపీ పార్టీ కోసం సమయం కేటాయించాలని, విధిగా పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చి ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి లోకేశ్ సూచించారు. చంద్రబాబు మాట్లాడాక ఎంపీలతో లోకేశ్ విడిగా సమావేశమయ్యారు. 'రాష్ట్రస్థాయి అంశాలతో పాటు జాతీయస్థాయిలో ఎన్డీయే కార్యక్రమాలపై అవగాహన పెంచుకోండి. పార్లమెంటులో ప్రతిపక్షాలు భాజపాను విమర్శిస్తే వాటికి మనమూ దీటుగా సమాధానమివ్వాలి' అని లోకేశ్? తెలిపారు. సమావేశంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం సమావేశ వివరాలను ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, బైరెడ్డి శబరి విలేకరులకు తెలిపారు.

# విజయవంతమైన భారత్‌తో.. ప్రపంచం మరింత సుస్థిరం: ఉర్సులా

ఈమేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం ఎక్స్?లో పోస్ట్? చేసింది. "గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వానికి, ప్రజలకు అమెరికా తరఫున హృదయపూర్వక అభినందనలు. ప్రపంచంలో పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్‌లు చారిత్రక బంధాన్ని కలిగి ఉన్నాయి" అని ట్రంప్ పేర్కొన్నట్లు యూఎస్ ఎంబసీ తెలిపింది.

# భారత నూలుకు డ్యూటీ-ఫ్రీ సౌకర్యం తొలగించాలి: బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ

తొలగించాలని పట్టుబట్టాయి. లేదంటే ఫిబ్రవరి 1 నుంచి కర్మాగారాలు మూసివేస్తామని బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. ఈ మేరకు ఆ దేశ వాణిజ్యశాఖ నుంచి నేషనల్ బోర్డ్ ఆఫ్ రెవెన్యూకు లేఖ అందినట్లు యూనస్ ప్రభుత్వం పేర్కొంది.

జనవరి చివరి నాటికి భారత నూలుకు సుంకం లేని దిగుమతి సౌకర్యాన్ని ఉప

## మొదటిపేజీ తరువాయి

సంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా అన్ని స్పిన్నింగ్‌యూనిట్లలో కార్యకలాపాలు నిలిపేస్తామని దేశీయ మిల్లర్లు హెచ్చరించారు. చాలా ఏళ్లుగా సుంకం లేకుండా భారత్ నుంచి చౌకగా నూలును దిగుమతి చేసుకుంటుండడం వల్ల స్థానిక స్పిన్నింగ్ యూనిట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని వారు లేఖలో పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ వస్త్ర పరిశ్రమలో 12వేల కోట్ల కంటే ఎక్కువ విలువైన అమ్ముడుపోని నిల్వలు మిగిలిపోయాయని తెలిపారు. 50కి పైగా వస్త్ర పరిశ్రమలు మూసేయడం వల్ల వేలాదిమంది కార్మికులు నిరుద్యోగులుగా మారారన్నారు.మరోవైపు బంగ్లాదేశ్ వస్త్ర పరిశ్రమ వర్గాల డిమాండ్‌ను అక్కడి వస్త్ర ఎగుమతిదారుల సంఘం వ్యతిరేకిస్తోంది. భారత్ నుంచి దిగుమతి చేసుకున్న నూలుతో పోలిస్తే స్థానికంగా ఉత్పత్తి చేస్తున్న నూలు ఖరీదైనదని వస్త్ర ఎగుమతిదారులు పేర్కొన్నారు. అంతర్జాతీయ దుస్తుల బ్రాండ్లు, మెరుగైన నాణ్యత విషయాల్లో ప్రపంచ దేశాలు భారత్‌లో ఉత్పత్తి అయ్యే నూలుకు ప్రాముఖ్యత ఇస్తాయన్నారు. ఇప్పుడు భారత్‌కు ఉన్న డ్యూటీ-ఫ్రీ సదుపాయాన్ని నిలిపివేస్తే అక్కడి నుంచి ఎగుమతులు తగ్గుతాయన్నారు. దీనివల్ల ప్రపంచ దుస్తుల మార్కెట్?లో పోటీని బంగ్లాదేశ్ ఎదుర్కోలేదన్నారు.

# చైనా అణు రహస్యాలు లీక్.. టాప్ జనరల్‌పై దర్యాప్తు

వ్యవహరిస్తున్నారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీలో అత్యున్నత స్థాయి అధికారి ఈయనే. ఇటీవల జాంగ్‌పై అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ సంచలనాత్మక కథనం ప్రచురించింది. చైనా అణ్వాయుధ ప్రోగ్రామ్‌కు సంబంధించిన కీలక సాంకేతిక డేటాను జాంగ్ అమెరికాకు లీక్ చేశారన్నది దాని సారాంశం. చైనీస్ మిలిటరీలోని ఉన్నతస్థాయి వర్గాలను ఉటంకిస్తూ వాల్‌స్ట్రీట్ జర్నల్ ఆ కథనం రాసింది.

అంతేకాదు.. ప్రమోషన్ల విషయంలో జాంగ్ యూక్సియా పెద్దఎత్తున లంచాలు తీసుకున్నాడని, కిందిస్థాయి ఉద్యోగులపై వేధింపులు, ఆయుధ పరికరాల కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డాడని ఆయనపై ఆరోపణలు వచ్చినట్లు ఆ కథనం తెలిపింది. దీంతో చైనా రక్షణ మంత్రిత్వశాఖ ఆయనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు పేర్కొంది. అవినీతి నిర్మూలనకు చైనా కమ్యూనిస్ట్ పార్టీ చేపట్టిన కఠిన చర్యల్లో భాగంగానే జాంగ్‌పై దర్యాప్తు జరుగుతోందని వాషింగ్టన్‌లోని చైనా ఎంబసీ అధికార ప్రతినిధి చెప్పినట్లు ఆ కథనం తెలిపింది. అయితే, దీనిపై చైనా నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటనేదీ రాలేదు.

ఇదిలాఉండగా.. ఈ కథనం తర్వాత సామాజిక మాధ్యమాల్లో జాంగ్‌పై మరిన్ని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌కు వ్యతిరేకంగా సైనిక తిరుగుబాటుకు ప్రయత్నం జరిగిందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలోనే జాంగ్‌తో పాటు మరికొంతమంది సీనియర్ జనరల్స్‌ను నిర్బంధించినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే, వీటిని చైనా అధికారులు గానీ.. పశ్చిమదేశాల నిఘా సంస్థలు గానీ ధ్రువీకరించలేదు.

# డిస్కంలకు మెరుగైన రేటింగ్

కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. సాంకేతిక, వాణిజ్య నష్టాలు తగ్గించడం, విద్యుత్ బిల్లుల వసూళ్లలో సామర్థ్యం పెంచింది.. ఈ కారణంగా కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ ఇచ్చిన గ్రేడింగులు మెరుగయ్యాయి. గృహ, పారిశ్రామిక, వ్యవసాయ విద్యుత్? వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ అందిస్తున్నాం. రాబోయే మూడేళ్లలో యూనిట్‌కు రూ.1.19 చొప్పున విద్యుత్ కొనుగోలు వ్యయాన్ని తగ్గించే లక్ష్యంతో పనిచేస్తున్నాం. విద్యుత్ రంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా.. ప్రజలపై భారాన్ని తగ్గించే విధానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది' అని మంత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగులు, ఇంజినీర్లను మంత్రి అభినందించారు.

# అజాతశత్రువుల్లో వాజ్‌పేయిది ముందువరస

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ, తూర్పు ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ 'వాజ్‌పేయీ చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు పాఠ్యాంశంగా చేర్చాలి. రాజకీయాల్లో విలువలు గల వ్యక్తి ఆయన. వాజ్‌పేయీ ప్రసంగాలు భావితరాలకు అవసరం. విద్యార్థులు, యువత వాటిని వినాలి. ఆయన పాలన సుపరిపాలనకు అసలైన చిరునామా. 'భారతరత్న అటల్‌జీ స్మృతి ఉద్యాన్'ను ప్రారంభించడం సంతోషంగా ఉంది' అని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ, దేశం శాశ్వతమని పిలుపునిచ్చిన వ్యక్తి వాజ్‌పేయీ అని కొనియాడారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎన్టీఆర్ జిల్లా భాజపా, జనసేన అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యం మనుగడ

తమిళనాడు రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయా రాష్ట్రాల గవర్నర్లు వ్యవహరించిన తీరు.. రాజ్యాంగం ప్రమాదంలో పడిందనేందుకు నిదర్శనాలని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన వ్యవస్థలే రాజ్యాంగానికి సవాళ్లు విసురుతున్నాయన్నారు. సర్ పేరుతో ఓటర్ల జాబితాల నుంచి పౌరుల పేర్లను తప్పిస్తున్నారని, వారు దేశ పౌరులో కాదో నిర్ధారించే అధికారం ఎన్నికల సంఘానికి లేదన్నారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ఎటు దారితీస్తుందో అర్థం కావడం లేదన్నారు. లాయర్లు, విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు, రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

రాజకీయ, సామాజిక విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన మానవ సమాజానికి సెక్యులరిజం సూచికగా భావించి డాక్టర్ అంబేడ్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ వంటి మహనీయులు సెక్యులరిజం భావనలను బలపరిచారని తెలిపారు. లౌకిక భావనల స్ఫూర్తితోనే భారత స్వాతంత్ర్యోద్యమం విజయం సాధించిందన్నారు. 'శాస్త్రీయ దృక్పథం- రాజ్యాంగం' అన్న అంశంపై మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రశ్నించే తత్వం, హేతుబద్ధ ఆలోచనలు, మానవత.. సమాజ అభివృద్ధికి కీలకమైన అంశాలన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ ముఖ్యాంశాలు, పీఠికపై విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ఐలు జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు సుంకర రాజేంద్రప్రసాద్ భారత రాజ్యాంగం-ప్రజాస్వామ్య హక్కులు, విట్? అమరావతి స్కూల్ ఆఫ్ లా డీన్ ప్రొఫెసర్ చక్కా బెనర్జీ 'భారత రాజ్యాంగం-ఫెడరలిజం' అనే అంశాలపై మాట్లాడారు. ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్, డాక్టర్ ఎం.గేయానంద్, జి.నిర్మల, జి.మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు రచించిన భారత రాజ్యాంగ పీఠిక, భారత రాజ్యాంగం-ముఖ్యాంశాలు అనే రెండు పుస్తకాలను జస్టిస్? సుదర్శన్?రెడ్డి తదితరులు ఆవిష్కరించారు.

# కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి: మంత్రి నారా లోకేశ్

మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

# రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత విధుల పై అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 26)**

ప్రతి ఒక్కరూ రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత విధుల పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట అన్నారు.77వ గణతంత్ర దినోత్సవం లో భాగంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ కమిటీ చైర్మన్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల సమర్పించి నమస్కరించారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీస్ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ఆరోజు నుండి జనవరి 26న భారతదేశమంతా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. భారతదేశాన్ని హిమాలయాలు ఏ విధంగా కాపాడుతున్నాయో ఆ విధంగా రాజ్యాంగం మన హక్కులను కాపాడుతుందని ఆమె తెలిపారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందన్నారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, అందులో కల్పించిన హక్కులు, విధులు, బాధ్యతల పై ప్రతి ఒక్కరూ తెలుసుకొని పిల్లలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. మనకు స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి దేశం అంచెలంచలుగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఆమె అన్నారు. భారతదేశం 140 కోట్ల జనాభాతో బలమైన ప్రజాస్వామ్యంతో ముందుకు వెళుతుందని, ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలను స్మరించుకోవాలన్నారు. ప్రభుత్వ సర్వీసులో పనిచేసే వారందరూ రాష్ట్రానికి,దేశానికి, ప్రజలకు సేవ చేసే విధంగా పనిచేయాలని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు అందుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి గంగాధర్ గౌడ్, బాపట్ల, రెవెన్యూ డివిజనల్ అధికారి పి గ్లోరియా, వివిధ శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# టీడీపి కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని టీడీపి కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా మహాత్మాగాంధీ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రెండున్నరేళ్ల పాటు బ్రిటిష్ రాజ్యాంగాన్ని అమలు చేశారని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మేధావులు కూర్చొని భారత రాజ్యాంగానికి రూపకల్పన చేశారని కొనియాడారు. ఆనాటి నుండి నేటి వరకు రాజ్యాంగంలో స్వల్ప మార్పులు చేయడం తప్పితే యధావిధిగా అమలవుతున్న విషయాన్ని ప్రస్తావించారు. ఎంతో ముందు చూపుతో రాసిన భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, అనుసరిస్తూ ముందుకు సాగుదామని దామచర్ల జనార్దన్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, మాజీ చైర్మన్లు కామేపల్లి శ్రీనివాసరావు, సింగరాజు రాంబాబు, మున్సిపల్ మాజీ చైర్మన్లు మంత్రి శ్రీనివాసరావు, యక్కల తులసిరావు, టీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, కార్పొరేటర్లు తిప్పరపల్లి రవితేజ, అబ్బూరి శ్రీను, శాండిల్య, గడ్డం ఆదినారాయణ, పాలపర్తి లక్ష్మీనారాయణ, నాయకులు వైవీ సుబ్బారావు, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, యాలటూరి రవి, గోపు వీరాంజనేయులు, కుర్రా అయ్యప్ప, బెజవాడ మురళీకృష్ణ, గోగినేని రామారావు, పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు, షేక్ సిద్ధిక్, మహిళా నాయకురాళ్లు రావుల పద్మజ, ఆర్ల వెంకటరత్నం, తమ్మిశెట్టి రమాదేవి, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, నాళం నరసమ్మ, బీరం అరుణరెడ్డి, కొక్కిలగడ్డ లక్ష్మీ, కార్పొరేటర్లు పాల్గొన్నారు.








# రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 26)**

బద్వేల్ పట్టణంలోని రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కరస్పాండెంట్ తలారి రత్నం, డైరెక్టర్ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థి విద్యార్థినీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. మన స్వతంత్ర భారతదేశంలో మనం అందరం ఒకే పద్ధతులు ఆచరించుకోవడానికి రూపొందించిన మన రాజ్యాంగం మన దేశంలో ఉండే అన్ని వ్యవస్థలు అనగా శాసన వ్యవస్థ, రాజ్యాంగ వ్యవస్థ , అధికార వ్యవస్థ అన్ని వ్యవస్థలు కూడా రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలని తెలపడం జరిగింది. రాజ్యాంగం మన దేశ పౌరులందరికీ ఒక దిశ దశ చూపిస్తుందని అని వారున్నారు. ఈ కార్య క్రమంలో హెడ్ మాస్టర్ జి సుబ్బయ్య, ఉఫాద్యాయనీ, ఉఫాధ్యాయులు సరోజమ్మ, బ్యూలా, అనూష, లాల్ బూ, అంజలి, రాజ కుమారి, నాగలక్ష్మి, నాగ సుబ్బమ్మ, జిలాని, రజియా, హరిత, పార్వతి, హరిక్రిష్ణ, శివ నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.





ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

27.01.26 మంగళవారం


# గణతంత్ర వేడుకలతో దద్దరిల్లిన మార్కాపురం

అలరించిన సాంస్కృతిక నృత్యాలు
ఆకట్టుకున్న శకటాలు
జిల్లా కేంద్రంలో తొలి సారి ఘనంగా జరిగిన గణతంత్ర వేడుకలు
జాతీయ జెండాను ఎగరవేసిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు
అధికారికంగా గౌరవ వందనం స్వీకరించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు
గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు కందుల, ఉగ్ర, ముత్తుముల





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 26)

77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని ఎస్వీకేపీ కళాశాలలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కనిగిరి, గిద్దలూరు ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, సిపిఐ నాయకులు అందే నాసరయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం ఎనలేని త్యాగాలు చేసిన స్వాతంత్ర సమరయోధులకు భారత రాజ్యాంగానికి రూపొందించిన రాజ్యాంగ నిర్మాతలకు మా కృతజ్ఞతలు తెలిపారు. 1947 ఆగస్టు 15 భారతదేశ స్వతంత్రాన్ని రూపొందిని తెలిపారు. ఎందరు మహానుభావులు బిఆర్ అంబేద్కర్‌తో పాటు మహనీయులు మేధావులు కృషి త్యాగ ఫలితమే నీ స్వతంత్రం లభించిందని అన్నారు. 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని తెలిపారు. వికసిత్ భారత్ 24 లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో వ్యవసాయం పరిశ్రమలు సర్వీస్ రంగంలో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. భూ సర్వే రికార్డర్ లోని లోపాలను సరిచేసి కచ్చితంగా సరిహద్దులు నిర్ధారించి వివరాలు తాజాగా అందిస్తూ హక్కుదారులకు పర్మినెంట్ ల్యాండ్ టైటిల్ కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల వినూతులను సత్వర పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో పాటు డివిజన్ మండల స్థాయిలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పెరేడ్ ప్రదర్శన అనంతరం స్వాతంత్ర సమరయోధులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆ తరువాత పాఠశాల, కళాశాల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలావుంటే జిల్లా ఏర్పడిన మొదటిసారి ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహనీయుల త్యాగఫలితం స్వాతంత్రం రావడం జరిగిందని అన్నారు. ఈ రిపబ్లిక్ డే నుంచి మార్కాపురం నూతన శకానికి నాంది కాబోతుందని తెలిపారు. ప్రజల దశాబ్దాల కోరిక మార్కాపురం జిల్లా. ఈ కోరికను కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని, (తరువాయి 4లో...)

## బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

పేద పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం
విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది
ఉద్యోగ సాధనే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడి చదవాలి
మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 26)

బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం కొండపిలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల్ని తిలకించిన అనంతరం మంత్రి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. పేద పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. అంబేద్కర్ గురుకులాల్లో ఐఐటి, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు 3 నుంచి 10కి పెంచాం. ఐఐటి నీట్ లో తృటిలో అవకాశం కోల్పోయిన విద్యార్థులకు ఉచితంగా లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని ఉద్యోగ సాధనే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడి చదవాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. (తరువాయి 4లో...)

## బాపట్లను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులందరూ కలసి రావాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జనవరి 26)

బాపట్ల జిల్లాను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులందరూ కలసి రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు పోలీసులు ఘన స్వాగతం పలికారు. జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. పోలీసుల నుంచి ఆయన గౌరవ వందన స్వీకరించారు. పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో ప్రాంగణమంతా పర్యటిస్తూ పోలీసు కవాతును పరిశీలించారు. తదుపరి ప్రజలకు ఆయన అభివాదం చేశారు. జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగం చేశారు. (తరువాయి 4లో...)



## జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు

### గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి రాజబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 26)

జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు జరుగుచున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజబాబు పేర్కొన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్ నందు కలెక్టర్ పి రాజాబాబు, జాతీయ పతాకావిష్కరణ గావించి, పోలీసు, ఎన్‌ఎస్పీ దళాలచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రగతిపై ప్రసంగిస్తూ, పారదర్శకతతో (తరువాయి 5లో...)

## సెలవు పై వెళ్ళిన తహశీల్దార్



(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, జనవరి 26)

పీసీపల్లి మండల తహశీల్దార్ సిహెచ్ ఉష సెలవు పై వెళ్ళారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆమె 15 రోజులు సెలవులో వెళ్ళారు. తహశీల్దార్ టీడీపీ నాయకుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాక ఏ చిన్న పని కూడా చేయడం లేదని ఏడాదిగా పీసీపల్లి మండల ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వద్ద మొరపెట్టుకుంటున్నారు. పీసీపల్లి పంచాయతీలోని మలినేనివారిపల్లికి చెందిన రైతులు, ఆ గ్రామ నాయకులు మలినేని మాలకొండయ్యతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువ నేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు తహశీల్దార్ ఉష పై ఇప్పటికే మూడు పర్యాయాలు లిఖిత పూర్వక ఫిర్యాదులు చేశారు. (తరువాయి 4లో...)

## అంబరాన్ని అంటిన "సాంబన్న" సంబురం

ఊరు... వాడ కేక్ కటింగ్ అన్నదానాలు
వృద్ధాశ్రమాల్లో అన్నదానం, దుప్పట్లు పంపిణీ
విద్యార్థులకు నోటు పుస్తకాలు, అన్నదానం
చర్చిలు, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు
పలు దేవాలయాల్లో గోత్రనామాలు అన్నదానాలు
ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఉచితంగా కంటి వైద్య శిబిరం
క్యాంపు కార్యాలయం, సంతరావూరులలో మెగా రక్తదాన శిబిరాలు
రూ.కోటితో వలపర్లలో రోడ్డు పనులకు శంకుస్థాపన
ఎల్లలు దాటిన అభిమానం ఆస్ట్రేలియాలో సాంబన్న వేడుక
హైదరాబాదులో బ్లడ్ డొనేషన్ క్యాంపులు
నోవా అగ్రి గ్రూప్స్ సంస్థ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్
ఏలూరి రమేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
సోషల్ మీడియా వేదికగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు నేతల శుభాకాంక్షలు




(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జనవరి 26)

అభివృద్ధి ప్రదాతగా, యువకులు-పేదల ఆశల ప్రతిరూపంగా నిలిచిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవ వేడుకలు పర్చూరు నియోజకవర్గం వ్యాప్తంగా అంబరాన్నంటాయి. గణతంత్ర దినోత్సవం రోజునే ఆయన పుట్టినరోజు రావడంతో సంబరాలు మరింత ఘనంగా నిర్వహించగా, ప్రజల అభిమానం ఎల్లలు దాటింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ఆస్ట్రేలియా, అమెరికాలలో సాంబన్న బర్త్డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు శంషుద్దీన్, పోద వీరయ్య, తాటి నాగేశ్వరరావు, రంగయ్య చౌదరి, శ్రీహరి, హనుమంతరావుల ఆధ్వర్యంలో మండల కేంద్రాలలో అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు.

**భారీ ఎత్తున వేడుకలు...**

నియోజకవర్గంలోని ప్రతి ఊరు, వాడలో అభిమానులు అన్నదానం, కేక్ కటింగ్‌లు నిర్వహిస్తూ, (తరువాయి 5లో...)

## బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 26)

77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా, చీమకుర్తి పట్టణంలోని బివిఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నందు జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ నాగార్జున వారి సందేశాన్ని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో వారితోపాటు కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 26)

జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ





మాట్లాడుతూ ఎందరో మేధావులు, త్యాగధనులు అనేక సంవత్సరాల పాటు అహర్నిశలు కృషి చేసి మన దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశ రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీ నుండి పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందని, ఆ చారిత్రక రోజు నుండి ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు, హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని, ముఖ్యంగా పోలీస్ సిబ్బంది రాజ్యాంగ స్ఫూర్తితో నిబద్ధత, నిష్పక్షపాతతతో ప్రజల హక్కులను కాపాడుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు ఇంకా మెరుగైన సేవాలందించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, డిపిఓ ఏఓ రామ్ మోహన్‌రావు, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డు అందుకున్న రత్నం




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 26)

మార్కాపురం జిల్లా కేంద్రంలోని ఎస్‌వికెపి డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర వేడుకలలో యర్రగొండపాలెం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న తుడిమెళ్ళ రత్నం ఉత్తమ కంప్యూటర్ ఆపరేటర్ అవార్డుకు ఎంపికయ్యారు. మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రసంశా పత్రం అందుకున్నారు.

## గణతంత్ర వేడుకలతో దద్దరిల్లిన మార్కాపురం









త్వరలో వెలిగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి ప్రభుత్వం జాతికి అంకితం చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. గణతంత్ర వేడుకల్లో మార్కాపురం సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, డీఎస్పీ యు నాగరాజు, కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణ, తహశీల్దార్ చిరంజీవి, మార్కాపురం మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యురాలు సీహెచ్ కనకదుర్గ, మార్కాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులందరూ కలసి రావాలి















పోలీస్ కవాతు మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకలు అంబరాన్ని అంటాయి. మైదానంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో ప్రాంగణం మార్మోగింది. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన కనువిందు చేశాయి. దేశభక్తిని మరింత ఇనుమడింప చేస్తూ విద్యార్థుల చేసిన ప్రదర్శనలు కనువిందు చేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన సంస్థలు, వ్యక్తులు, జిల్లా అధికారులు, ద్వితీయ శ్రేణి అధికారులు, సిబ్బందికి బాపట్ల పురస్కారం, ప్రశంసా పత్రాలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు. ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, త్యాగాల ఫలితమే లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ఏర్పడిందంటూ స్వతంత్ర సమరయోధుల కుటుంబీకులను కలెక్టర్ సన్మానించారు. స్వాతంత్ర సమరయోధుడు తనయుడు పరుచూరి రామకృష్ణ, స్వాతంత్ర సమరయోధుడు యారం అంకయ్య భార్య యారం అన్నమ్మ, యుద్ధములో అమరవీరులైన భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామానికి చెందిన సైనికుడి తల్లి పురమ మంగమ్మలకు శాలువలు కప్పి, పుష్పమాలలతో కలెక్టర్ ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు. జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ప్రత్యేకంగా కనువిందు చేశాయి. విద్యుత్ శాఖ శకటం ప్రథమ బహుమతి పొందగా, వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎంఐపి శాఖల శకటం ద్వితీయ బహుమతి, పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల సంస్థ శకటం తృతీయ బహుమతిని సొంతం చేసుకుంది. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డి ఆర్ డి ఏ, డ్వామా, గృహ నిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రెవిన్యూ, పంచాయితీ, అగ్నిమాపక, మహిళా శిశు సంక్షేమ శాఖల తోపాటు రెడ్ క్రాస్ సంస్థ శకటాలను ప్రదర్శించాయి. సుమారు 300 అడుగుల జాతీయ పతాకంతో ఎన్ సి సి విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు జాతీయతను చాటి చెప్పాయి. ఆకాశం తాకేలా ప్రకృతిని ప్రేమిద్దాం అంటూ బాపట్ల అక్బర్ పేటలోని ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలోని 35 మంది విద్యార్థినీల నిర్వహించిన ప్రదర్శన ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది.

జయహో భారత్ అంటూ పెద్ద పెట్టున నినదించిన చీరాల ఏకే అండ్ కె ఇంగ్లీష్ మీడియం స్కూల్ 48 మంది విద్యార్థుల ప్రదర్శన ద్వితీయ బహుమతిని పొందింది. భరతమాత పాదాలకు ముువ్వెలం అంటూ భట్టిప్రోలు మండలం విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 17 మంది విద్యార్థుల ప్రదర్శన తృతీయ బహుమతిని సాధించింది. వందేమాతరం అంటూ చీరాల విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థులు, దేశ రంగీలా అంటూ నక్షత్ర నగర్ ఎం జె పిఏపిబిసి స్కూల్ విద్యార్థులు, తేనెల తేటల మాటలతో కొడవల్లి వనజ చంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థుల నృత్యాలు, జగతి సిగలో జాబిలమ్మకు వందనం అంటూ ఇపురుపాలెం బాలికల జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు, మా తుఝే సలాం అంటూ చీరాల విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థులు, అమ్మ అవని నీలో తొలి అడుగులు వేస్తుందని చీరాల కేజీబీవీ పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహుతులు, ప్రజలను ఎంతగానో అలరించాయి. నేర పరిశోధనలో పోలీసు జాగిలాలు చేస్తున్న కృషిని కళ్ళకు కట్టేలా నిర్వహించిన ప్రదర్శన అందరిని అబ్బురపరిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్‌రావు, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ఆర్‌డిఓలు, సిబ్బంది, అనధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సెలవు పై వెళ్ళిన తహశీల్దార్

హక్కుదారులకు సంబంధించిన భూమిని ఆన్‌లైన్ చేసేందుకు ససేమిరా అనడంతో దిక్కుతోచక వారు ఏకంగా సిఎంకే ఫిర్యాదు చేశారు. సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌కు ఇచ్చిన అర్జీల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు వచ్చాయి. మలినేనివారిపల్లికి చెందిన రైతు మలినేని మాలకొండయ్య, తదితరులు తహశీల్దార్ కార్యాలయానికి ఆన్‌లైన్ విషయమై వెళ్ళగా నా కార్యాలయానికి రావద్దు అంటూ టీడీపీ నాయకులను తహశీల్దార్ ఉష హెచ్చరించినట్లు రైతు మాలకొండయ్య విలేకరులకు తెలిపారు. చేయదగిన పనులను కూడా చేయకుండా మండల ప్రజలను ఇబ్బందులపాలు చేసింది. పీసీపల్లి మండలంలోని 18 పంచాయతీల రైతులు తహశీల్దార్ ఉష పై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అయితే తహశీల్దార్ ఉష జిల్లా మంత్రి కి బంధువు అనే కారణంతో ఆమె పై చర్యలు తీసుకోలేదనే ఆరోపణలున్నాయి. తహశీల్దార్ ఉష పీసీపల్లి మండలంలో కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో సహకరించలేమని టీడీపీ నాయకులు పార్టీ సమావేశాల్లో కూడా ఏకరువు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. దీర్ఘకాలిక సెలవు పై వెళ్ళిన తహశీల్దార్ స్థానంలో ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరించే తహశీల్దార్‌ను నియమించేలా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి దృష్టి పెట్టాలని మండల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

## బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత





# అంబరాన్నంటిన "సాంబన్న" సంబురం

బాణాసంచా పేల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా అన్నదాన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు. మార్టూరులోని వృద్ధాశ్రమాల్లో అన్నదానం నిర్వహించి దుప్పట్లు పంపిణీ చేయగా, విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించి అన్నదానం చేశారు. పర్చూరు మూగ చెవిటి స్కూల్లో విద్యార్థులకు అన్నదానం నోటు పుస్తకాలు అందజేశారు. మార్టూరు, యద్దనపూడి, పర్చూరు చినగంజం, ఇంకొల్లు ,ఇసుక దర్శి, చెరుకూరు, అనంతవరం లలో దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గం వ్యాప్తంగా పలు దేవాలయాల్లో వేద పండితులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. అదేవిధంగా ప్రధాన చర్చిలలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేయగా, ప్రముఖ మసీదుల్లోనూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దువాలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. మతాలకు అతీతంగా ప్రజలందరి మన్ననలు పొందిన నాయకుడిగా ఏలూరి మరోసారి గుర్తింపు పొందారు.

**సేవా కార్యక్రమాల్లో యువత చురుకైన పాత్ర**

గణతంత్ర దినోత్సవం రోజునే అభిమాన నాయకుడి పుట్టినరోజు కావడంతో యువత ఉత్సాహంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్యాంపు కార్యాలయం, సంతరావూరులు తదితర ప్రాంతాల్లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాలకు భారీ స్పందన లభించింది. అదేవిధంగా పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, చిన్నగంజాం, మార్టూరు, యద్దనపూడి మండల కేంద్రాల్లో భారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వేలాదిమంది పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించగా, ప్రతిచోట పుట్టినరోజు వేడుకలు జరపడం అభిమానులకు మరింత ఉత్సాహాన్నిచ్చింది.

**హైదరాబాదులో రక్తదాన శిబిరాలు...**

హైదరాబాద్ నోవా అగ్రి గ్రూప్స్ సంస్థ ప్రధాన కార్యాలయంలో, అలాగే ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో ఏలూరి రమేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించగా, హైదరాబాదులోనూ



అభిమానులు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సందర్భంగా సుమారు వందమంది యువకులు రక్తదానం చేశారు. అలాగే చిన్నగంజాం మండలం సంతరావూరు గ్రామంలో యువకులు రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**ఆస్ట్రేలియా, అమెరికాలో వేడుకలు...**

ఆస్ట్రేలియా, అమెరికాలలో నివసిస్తున్న పర్చూరు వాసులు సైతం సాంబన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం విశేషం. ఆస్ట్రేలియా మెల్బోర్న్ డాక్టర్ కైపు రమణారెడ్డి, కామేపల్లి బాలకృష్ణ, మాలంపాటి బాలు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన....

ఎమ్మెల్యే ఏలూరి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏలూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, నోవా అగ్రి గ్రూప్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సుమారు 649 మంది




పరీక్షలు చేయించుకోగా, 200 మందిని శస్త్ర చికిత్సల కోసం వైద్యులు రిఫర్ చేశారు. పేదలకు వైద్య సేవలు అందించడంలో ఎమ్మెల్యే చూపుతున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలిచింది. తొలుత ఏలూరి నాగేశ్వరరావు, స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన....**

సాంబన్న జన్మదిన వేడుకల సందర్భంగా వలపర్లలో రూ.కోటితో చేపట్టనున్న రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే ఏలూరి పాలనకు ప్రజల మద్దతు మరింత బలపడింది.

**సముద్రంలోనూ సాంబన్న సంబురం**
**పడవలపై జెండాలతో ప్రత్యేక వేడుకలు**

ఈ జన్మదినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా చిన్న గంజాం సముద్ర తీర ప్రాంతంలో వినూత్న కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, కొండ్రగుంట శ్రీహరి ఆధ్వర్యంలో సుమారు 50 పడవలపై నాయకులు, కార్యకర్తలు పాల్గొని, అభిమాన నాయకుడు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చిత్రపటాలు, జెండాలతో సముద్రంలోనే వేడుకలు నిర్వహించారు. అలల మధ్య జెండాలు ఎగురవేస్తూ



నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి దృష్టిని ఆకర్షించింది.

**సోషల్ మీడియాలో శుభాకాంక్షల వెల్లువ...**

సోషల్ మీడియా వేదికగా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్యే ఏలూరికి ఫోన్లో జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో నిరంతరం చూపిస్తున్న నిష్ఠ, నాయకత్వ గుణాలు ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ శుభదినం మీకు ఆనందాన్ని ఉత్తమ ఆరోగ్యాన్ని దీర్ఘాయుష్యును మరింత విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. మీ జీవన ప్రయాణం సంతోషకరంగా సాగాలని మీకు చీరస్మరణీయమైన అనుభూతులు అందించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్దన్‌రెడ్డి, వంగలపూడి అనిత, కొలుసు పార్థసారథి, డోల శ్రీ బాల వీరాంజనేయస్వామి, అలాగే ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే ఏలూరికి సాంబశివరావుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలతో మమేకమై, సేవే ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడిగా ఆయనపై ప్రశంసలు కురిపించారు. సేవ, అభివృద్ధి, సంక్షేమాన్ని ఏకకాలంలో ముందుకు తీసుకెళ్తూ పర్చూరు నియోజకవర్గ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవండ ప్రజాభిమానం ఏ స్థాయిలో ఉందో మరోసారి చాటిచెప్పింది.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు

కూడిన సుపరిపాలన అందిం చడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికి అందించే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమర యోధులకు, భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగ నిర్మాతలకు ఈ సందర్భంగా నా నమ స్కారాలని తెలిపారు. 1947 ఆగస్టు 15వ తేదీ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, ఎందరో మహనీయులు, మేధావుల కృషి వల్ల భారత రాజ్యాంగం రూపొందించబడిందన్నారు. 1950 జనవరి 26వ తేదీ నుండి రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తరువాత భారతదేశం సర్వ సత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, వికసిత్ భారత్ 2047 లో భాగంగా స్వర్ణాంధ్ర ఏ 2047ను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి వ్యవసాయ, పరిశ్రమలు మరియు సర్వీసు రంగాలు వాటి అనుబంధ రంగాలలో 15 శాతము వృద్ధి రేటు సాధించాలనే దృఢ సంకల్పంతో మన రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. జిల్లా తలసరి అంచనా ఆదాయం రూ.2,15,240లు ఉండగా 15 శాతం వృద్ధి రేటుతో 2028-29 కు రూ.4,27,409లకు పెంపొందించేందుకు తగు ప్రణాళికలు తయారుచేయటమైనదని వివరించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని రాబోయే 5 సంవత్సరాలలో 15% వృద్ధి రేటు సాధించడానికి తయారుచేసిన "డిస్ట్రిక్ట్ విజన్ యాక్షన్ ప్లాన్" రాష్ట్ర స్థాయిలో 2వ స్థానం పొందినదని, అదేవిధముగా జిల్లాలోని 6 నియోజకవర్గాలకు "విజన్ యాక్షన్ ప్లాన్" అమలుకొరకు గౌరవ శాసన సభ్యుల వారి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడమైనదని, అదేవిదముగా మండల స్థాయిలో కూడా మండల విజన్ యాక్షన్ ప్లాన్ ను తయారుచేసి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు స్వర్ణాంధ్ర సాధనకై ప్రవేశపెట్టిన 10 సూత్రాలు అమలు చేయుట ద్వారా వృద్ధిరేటు సాధించటానికి కృషిచేయటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం ప్రత్యేకమైన విధానాన్ని రూపొందించటం ద్వారా మన ప్రజలను విలువైన ఆస్తులుగా గుర్తిస్తూ, మెరుగైన జీవన ప్రమాణాలకు ప్రాధాన్యత ఇస్తూ గౌరవ ముఖ్యమంత్రి చే రూపొందించబడిన ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యం అనే ఒక వినూత్న విధానాన్ని అమలుపరుస్తున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా మన జిల్లాలో పేదరికంలో అట్టడుగున ఉన్న 79,099 బంగారు కుటుంబాలను గుర్తించి ఇప్పటివరకు 3,753 మంది మార్గదర్శులు, 26,275 బంగారు కుటుంబాలను దత్తత తీసుకొనియున్నామన్నారు. సదరు బంగారు కుటుంబాలకు అవసరమైన ఆర్థిక మరియు ఆర్థికేతర అవసరాలను సర్వే ద్వారా గుర్తించబడినవన్నారు. త్వరలోనే మిగిలిన బంగారు కుటుంబాలను మార్గదర్శులను గుర్తించి 2029 సంవత్సరము నాటికి ఆంధ్రప్రదేశ్ ను పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ గా రూపు దిద్దుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయడమైనదన్నారు. ఇటీవల కాలంలో జిల్లా యంత్రాంగం వసతి గృహాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను, నిర్వహణ లోపాలను తెలుసుకొనుట జరిగినది. వాటిని పరిష్కరించుటకై ఒక అధికారికి ఒక వసతి గృహమును కేటాయించి జిల్లా అధికారుల ప్రత్యక్ష భాగస్వామ్యంతో మరియు పర్యవేక్షణ ద్వారా సామాజిక సంక్షేమ హాస్టళ్ల పనితీరును బలోపేతం చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలోని ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించుటకు గాను జల సురక్ష మాసంలో భాగంగా జిల్లాలో గల మొత్తం 1002 నీటి ట్యాంక్ లను శుభ్రపరిచటం జరిగినది, అలాగే జిల్లాలో 195 పైపులైన్లు లీకేజీలు కనుగొని వాటి మొత్తం లీకేజీలను మరమ్మత్తులు చేసి, నిలిచిపోయిన నీటిని సక్రమంగా సరఫరా అయేలా చేసి నీటి కాలుష్యంను అరికట్టడం జరిగింది. పేలవమైన పరిస్థితులలో ఉన్నటువంటి 17 నీటి ట్యాంక్ లకు పాత పొరలను పూర్తిగా స్క్రాప్ చేసి, ఎమల్షన్ పెయింట్లతో చక్కగా పెయింట్ చేసి, మరియు 101 చోట్ల నీటి వనరుల పరి





సరాలు పరిశుభ్రం చేసి, పరిశుభ్రత పరిస్థితులు మెరుగు చేయటం జరిగింది. నిరంతర నీటి సరఫరా కోసం 14 మోటార్లకు మరమ్మతులు చేసి, వాడుకోలేని, పాడు అయినటువంటి 55 కుళాయిలను కొత్త కుళాయిలతో భర్తీ చేయటం జరిగిందని తెలిపారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు జరుగుచున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు :**

ఒంగోలు లోని డ్రీమ్స్ హై స్కూల్ విద్యార్థులు, అపెక్స్ హై స్కూల్ విద్యార్థులు, ఒంగోలు అన్నవరపాడు లోని సూర్య హై స్కూల్ విద్యార్థులు, కొత్తపట్నం, తాళ్ళూరు, ముండ్లమూరు, పొన్నలూరు, కే బిట్రగుంట కెజిబివి విద్యార్థులు, టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు జడ్పి ఉన్నత పాటశాల విద్యార్థులు, క్విస్, పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కొత్తపట్నం, తాళ్ళూరు, ముండ్లమూరు, పొన్నలూరు కే బిట్రగుంట కెజిబివి విద్యార్థులు ప్రదర్శించిన రెపరెపలాడే జెండా ప్రదర్శనకు మొదటి బహుమతి లభించగా, డ్రీమ్స్ హై స్కూల్, టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు జడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలకు సంయుక్తంగా ద్వితీయ బహుమతి, ఒంగోలు అన్నవరపాడు లోని సూర్య హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనకు తృతీయ బహుమతి లభించగా, అపెక్స్ హై స్కూల్ విద్యార్థులు, క్విస్, పేస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులచే ప్రదర్శించిన ప్రదర్శనలకు ప్రోత్సాహక బహుమతులు లభించగా, సంబంధిత విద్యార్థులకు, స్కూల్ యాజమాన్య ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ రాజాబాబు మెమోంటోలను అందచేశారు. ఈ సందర్భంగా పోలీస్, అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రదర్శించిన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు :**

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని వ్యవసాయ శాఖ, ఉద్యానశాఖ, పశు సంవర్ధక, సాంఘిక సంక్షేమ, బిసి వెల్ఫేర్, ఐటిడిఏ, విద్య, వైద్య ఆరోగ్య శాఖ, డ్వామా, పంచాయితీరాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా ప్రజా రవాణా శాఖలు ఆయా శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పై నిర్వహించిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకలకు విచ్చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ప్రభుత్వ శకటాలను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ శకటాల ప్రదర్శనకు గాను పంచాయతీరాజ్‌శాఖ శకటానికి మొదటి బహుమతి, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ శకటాలకు సంయుక్తంగా రెండవ బహుమతి, సాంఘిక సంక్షేమ, బిసి వెల్ఫేర్, ఐటిడిఏ సం క్షేమ





శాఖల శకటాలకు తృతీయ బహుమతి, జిల్లా ప్రజా రవాణా, విద్య, ఉద్యానశాఖ, వ్యవసాయ శాఖల శకటాలకు ప్రోత్సాహక బహుమతి లభించగా, సంబందిత శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ రాజాబాబు మెమోంటోలను అందజేశారు.

**ఆకట్టుకున్న స్టాల్స్ :**

గణతంత్ర దినోత్సవ వేడుకలను సంధర్భంగా, మైక్రో ఇరిగేషన్, వ్యవసాయ, మెప్మా, జిల్లా గ్రామీణాబివృద్ధి సంస్థ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జల వనరులు, అటవీ శాఖ, జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థ, విద్యా శాఖ, ఆర్.డబ్ల్యూ.ఎస్, ప్రణాళిక శాఖ, పరిశ్రమలు, మత్స్య శాఖ, రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ, పౌర సరఫరాల శాఖ, స్టెప్, పశు సంవర్ధకశాఖ, తదితర శాఖలు ఆయా శాఖలు అమలు చేస్తున్న పధకాలు, చేపడుతున్న అభివృద్ధి పనుల పై ఏర్పాటుచేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రజలు, విద్యార్థులు స్టాల్స్ ను ఆసక్తిగా తిలకించడం జరిగింది. భూగర్భ గనుల శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్‌కు సంయుక్తంగా మొదటి బహుమతి లభించగా, రెవెన్యూ, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌కు సంయుక్తంగా రెండవ బహుమతి, పశు సంవర్ధక శాఖ, స్టెప్ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌కు సంయుక్తంగా తృతీయ బహుమతి లభించగా, సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ రాజాబాబు మెమోంటోలను అందజేశారు.

**ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు :**

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసి తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన 549 మంది ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టర్ రాజాబాబు, ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ ప్రకాశం పంతులు మునిమనవడు సంతోష్ కుమార్, స్వర్గీయ గన్నవరపు వందనం కుమారుడు భాస్కర్‌రావు, స్వర్గీయ కరవాది వెంకటేశ్వర్లు కుమార్తె సుబ్బలక్ష్మి, అల్లుడు శేషగిరిరావు, స్వర్గీయ పర్వతం వెంకటేశ్వర రావు కుమారులు శ్రీ రామ్ ప్రసాద్‌లను జిల్లా కలెక్టర్ రాజాబాబు సన్మానించారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పి వి హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, ఏపి టూరిజం డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఏపి మాల వెల్ఫేర్ కార్పొరేషన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.













# కిట్స్ మార్కాపురంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకావిష్కరణతో ప్రారంభమైన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 26)**

కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం స్వయం ప్రతిపత్తి సంస్థ నాక్ గుర్తింపు పొందిన కళాశాల లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా కల్పించిందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, కఠిన శ్రమను అలవర్చుకుంటేనే దేశాభివృద్ధికి బాటలు వేయగలరని తెలిపారు. సాంకేతిక విద్యతో పాటు సమాజానికి ఉపయోగపడే విలువాధారిత విద్యను అందించడమే కిట్స్ లక్ష్యమని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్యానికి ప్రతీక అని, రాజ్యాంగ విలువలను విద్యార్థులు తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సమతుల్యత సాధించినప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధ్యమని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రంగనాయకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తోందన్నారు. విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రసంగాల్లో, భారత రాజ్యాంగ గొప్పతనం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ అభివృద్ధిలో యువత బాధ్యత వంటి అంశాలను ప్రస్తావించారు. ఆధునిక సాంకేతికతను దేశ అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరాన్ని వారు వివరించారు. అధ్యాపకులు తమ ప్రసంగాల్లో విద్యార్థులు కేవలం డిగ్రీ సాధనకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి అనేది మాటల్లో కాకుండా ఆచరణలో కనిపించాలన్నారు.

విద్యార్థులు ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దేశభక్తి గీతాలు, ప్రేరణాత్మక నాటికలు ప్రదర్శించి, దేశభక్తి భావాన్ని ప్రేక్షకుల్లో రగిలించారు. ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీతో పాటు వివిధ అథ్లెటిక్స్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. శాఖల వారీగా, సంవత్సరం వారీగా అకడమిక్ టాపర్లను సత్కరించారు. అలాగే అధ్యాపకుల మధ్య నిర్వహించిన అంతర్గత పోటీలు, సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ఉత్తమ సంప్రదాయ వస్త్రధారణ, ఉత్తమ రంగోలి పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించే దిశగా ప్రతి ఒక్కరు కార్యోన్ముఖులు కావాలి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**

సానుభూతితో కాకుండా సహానుభూతితో సేవ చేసి రోగులకు మెరుగైన సేవలు అందించే దిశగా ప్రతి ఒక్కరు కార్యోన్ముఖులు కావాలని అదే మనం దేశానికీ సేవ చేసినట్టు అని జిజిహెచ్ సూపరెంటెండెంట్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు అన్నారు. జిజిహెచ్ ఆవరణలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భగా జాతీయ పథకాన్ని అయన ఆవిష్కరించారు. ఈ సందర్భగా ఆసుపత్రి లో సిబ్బంది సేవలను ఆయన కొనియాడారు. మనల్ని మనం పాలించుకునే విధానం ద్వారా అనేక మార్పులకు కారణం అయ్యామని అయన అన్నారు. అన్ని శాఖల కంటే వైద్య శాఖ సేవలు భిన్నమైనవి అన్నారు. ఈ సందర్బంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన వైదులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలు బహుకరించారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో డిప్యూటీ సూపరెంటెండెట్ డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ ఏడుకొండలరావు, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ మాధవి లత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా వివిధ సేవా కార్యక్రమాల ద్వారా జిజిహెచ్‌కు వితరణ అందించిన శివమ్ ఫౌండేషన్ హరి, స్వచ్ఛంధ సేవకులు మారెళ్ళ సుబ్బారావులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, బేస్తరవారిపేట, జనవరి 26)**

పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఇండ్ల శంకర్‌రెడ్డి జండా ఆవిష్కరించారు. అలాగే ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సిహెచ్ కోటారెడ్డి ఉపన్యసించారు. కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగులు 48 మంది హాజరయ్యారు. జండా వందనం అనంతరం అల్పాహారంతో కార్యక్రమం ముగించారు.

## కరేడు గ్రామంలో గణతంత్ర వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)**

మండలంలోని కరేడు గ్రామ పంచాయతీలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొట్టమొదటిగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కి పూలమాలలు వేసి, తదుపరి పంచాయతీ ఆఫీసులో స్కూల్ బాలబాలికలతో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రెసిడెంట్ కత్తి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ సెక్రటరీ భాస్కర్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నేలటూరి ఆదామ్, సుంకర చెంచు రామిరెడ్డి, మెట్టా శ్రీనివాసులురెడ్డి, పోలుబోయిన శ్రీనివాసులు, కన్నా ప్రసాదు, మర్రిబోయిన వెంకయ్య, సంకె బాలచంద్రరావు, కోమట్ల శ్రీనివాసులు, కోమట్ల వెంకటరామిరెడ్డి, పున్నేపల్లి చిన్నయ్య, కరేటి గోపాలు, తన్నీరు బ్రహ్మయ్య, చిరుతోటి సుబ్బారావు, చెనికల వెంకయ్య, యరమాల వాసు (వాసు స్టూడియో) సచివాలయం, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ వీఆర్ఏ అవార్డు అందుకున్న బుజ్జి



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 26)**

మార్కాపురం జిల్లా కేంద్రంలోని ఎస్‌వికెపి డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర వేడుకలలో యర్రగొండపాలెం మండల వీఆర్ఏ కోర్రపోలు బుజ్జి జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రసంశా పత్రం అందుకున్నారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఈ ప్రశంసా పత్రం అందుకున్న బుజ్జిని గ్రామస్థులు అభినందించారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి
# పార్టీ సంస్థాగత నిర్మాణం పటిష్టంగా ఉండాలి

గ్రామస్థాయి కమిటీల ఏర్పాటును వెంటనే పూర్తి చేయాలి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,

యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 26)**

గ్రామ స్థాయిలో వైఎస్సార్ సీపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త, నాయకుడు కృషి చేయాలని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో అయన మాట్లాడారు. పార్టీ అధిష్టానం ఆదేశం మేరకు పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ అన్ని విభాగాల కమిటీలను వెంటనే నియమించేందుకు కృషి చేయాలన్నారు. దీని కోసం పార్టీ కోసం నిరంతరం కష్టపడే వారిని గుర్తించి కమిటీల్లో స్థానం కల్పించాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తిస్తుందని చెప్పారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరిగే పరిస్థితి ఉండదని, కమిటీల్లో ఉత్సాహంగా పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. భవిష్యత్లో పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుం దన్నారు. అలాగే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని, ఎప్పుడూ లేని విదంగా నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## శ్రీ సాయి హై స్కూల్ ఘనమైన గణతంత్ర దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)**






శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ ఉలవపాడు నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈనాడు ప్రపంచ దేశాలలో భారత్ ని అగ్రగామిగా నిలబెడుతూ, ఆర్థిక సుస్థిరతకు పునాదిగా నిలిచిన భారత రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్ లను స్మరించుకుంటూ ఉలవపాడు హైవే నుండి హై స్కూల్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శ్రీ సాయి హై స్కూల్ కరస్పాండెంట్ శ్రీమతి కేశవరపు వెంకట శేషమ్మ, ప్రిన్సిపల్ ూ. మౌనిక పూల మాల వేసి, వారికి ఘనమైన నివాళి అర్పించారు. విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణలతో తమ దేశభక్తిని చాటుకున్నారు. దేశభక్తి గీతాల కోలాటంతో శ్రీ సాయి చిన్నారులు ఉత్సాహంగా ఉల్లాసంగా అందరినీ అలరించారు. వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణతో ఒక బాలిక గుర్రంపై ర్యాలీకి ముందు వరుసలో ఒక చేతిలో కత్తి మరో చేతిలో డాలు ధరించి ఆమె ముఖములోని ధైర్యం అందరిని ఆమె వైపు చూసేలా చేసింది. ఇంత ఘనంగా గణతంత్ర దినోత్సవ ర్యాలీని నిర్వహించిన శ్రీ సాయి విద్యార్థులను గ్రామస్తులు కొనియాడారు.

## శ్రీ సాయి సరిత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలు

**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 26)**



77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ఆవరణంలో చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు స్వాతంత్రం కోసం పోరాడినటువంటి మహనీయులైనటువంటి జాతిపిత గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి గురించి చిన్నారులు తమదైన శైలిలో వ్యాఖ్యానించారు. అలాగే చిన్నారులకు సంబంధించి ఆదివారం జరిగినటువంటి వివిధ ఆటల పోటీల్లో పాల్గొని గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు స్కూలు యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ టి సరిత, ప్రిన్సిపల్ తోట రాము, ఉపాధ్యాయ బృందం ఆరిఫా, కరిష్మా, సుప్రజ, ద్వారక సాయి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన పండగ రోజు

## మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 26)**

భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందించే దిశగా భారతదేశం గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన పండగ రోజు అని మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి పునరంకితమవుదామని గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతినబూనుదామని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని రూకల్పన చేసిన మహానుభావుల దూరదృష్టిని, వారు మనకు అప్పగించిన విలువలను స్మరించుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఆ విలువలు కాపాడుకుంటూ, దేశ సమగ్రతను రక్షించేందుకు ప్రజలంతా ఐక్యంగా నిలబడాలని పిలుపునిచ్చారు. మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ రాజ్యాంగ విలువలు, బాధ్యతలను గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి భారత రాజ్యాంగాన్ని మార్గదర్శిగా తీసుకొని, చట్టానికి లోబడి ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్, సచివాలయ, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్న ఎంపీడీవో డాక్టర్ పి సుజాత




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 26)**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా ఒంగోలు పరెడ్ గ్రౌండ్లో శనివారం కలెక్టర్ పి రాజాబాబు చేతుల మీదగా ఎంపీడీవో డాక్టర్ పి సుజాత ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# గణతంత్ర ఉత్సవాలు దేశ ప్రగతికి నాంది
# ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయంలో 77వ గణతంత్ర వేడుకలు విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ నిర్మలమని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయం ఉపకులపతి డివిఆర్ మూర్తి మాట్లాడొచ్చు గణతంత్ర దినోత్సవ ఉత్సవాల ద్వారానే ఈ దేశ ప్రగతి దేశం యొక్క సౌభ్రాతృత్వము సమన్వయ పాలన స్వయం ప్రతిపత్తి గల న్యాయవ్యవస్థ ప్రాథమిక విధులు ప్రాథమిక హక్కులు రాజ్యాంగం ప్రసాదించిన మహోన్నత విధి విధానాలని పేర్కొన్నారు. ప్రొఫెసర్ రాజమోహన్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయము స్వేచ్ఛ సౌభ్రాతృత్వము సమతావాదము ఈ దేశానికి శిరోధార్యం అని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జి సోమశేఖర మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఎన్నికలు ప్రజాప్రతినిధుల విధివిధానాల ద్వారానే పాలన వ్యవస్థ కొనసాగుతుందని ఈవ్యవస్థ ప్రపంచానికి ఆదర్శం అని పేర్కొన్నారు. డాక్టర్ కెవిఎన్ రాజు మాట్లాడుతూ అమెరికా లాంటి దేశాలకు ధృడ రాజ్యాంగం ద్వారానే అభివృద్ధి చెందగలుగుతున్నారని జనాభా తక్కువ అయినా ప్రపంచాన్ని శాసించుటకు వారి భౌగోళిక సమానత్వమే గొప్పదని పేర్కొన్నారు. విద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భారతదేశంలో అసమానతలు ఆర్థిక సాంఘిక సాంస్కృతిక అసమానతలు నిర్మూలించుకోవాలని విద్యా వ్యాప్తి చేసుకొనే సేవారంగం అభివృద్ధి చేసుకొని ఈ దేశ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ అందాలంటే విశ్వవిద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులు మాత్రమే మార్పు తీసుకురాగలరని పేర్కొన్నారు. ప్రొఫెసర్ ఎన్ నిర్మల మనీ ముగింపు ఉపన్యాసం చేస్తూ ఇలాంటి రిపబ్లిక్ డే ఉత్సవాలు విశ్వవిద్యాలయంలో జరుపుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి విచ్చేసినటువంటి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## కంభం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కంభం, జనవరి 26)

మార్కాపురం జిల్లా కంభం మండలంలోని కంభం గ్రామ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ ఇంచార్జి అధికారి కృష్ణారెడ్డి తిరంగా జెండాను ఆవిష్కరించారు. సర్పంచ్ పల్నాటి బోడయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా కంభం సర్పంచ్ పల్నాటి బోడయ్య మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే గణతంత్రమని, భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజు ఈరోజు అని, 1950 జనవరి 26 నుంచి భారత దేశం సర్వ సత్తాక, సామ్యవేద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా రూపుదిద్దారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఇంచార్జి అధికారి కృష్ణారెడ్డి, సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఎంపీటీసీ 4 నల్లబోతుల.రామ్మూర్తి, వార్డు మెంబర్లు అత్తార్ షేక్ హుస్సేన్ దాదా, పార్ష.అంజమ్మ, రంగలక్ష్మి ఆంజనేయులు, బిల్ కలెక్టర్ రమణా రెడ్డి, కంప్యూటర్ ఇంజినీర్ శేఖర్, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వెంకటేశ్వరరెడ్డికి ప్రశంస పత్రం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 26)

సమాజానికి నిశ్శబ్దంగా సేవ చేస్తు, సమాజిక సేవలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మండలంలోని మూలగానివారిపాలేంకి చెందిన ఎం వెంకటేశ్వరరెడ్డి సోమవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవలకు డాక్టర్ వి వినోద్‌కుమార్ వెంకటేశ్వరరెడ్డిని ప్రశంస పత్రంతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ బి ఉమమహేశ్వర్, చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య, జాయింట్ కలెక్టర్ భావన, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలి
## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఉదయం ఒంగోలు కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణతో కలసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన నాలుగు సింహాల స్థుపాన్ని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు జాయింట్ కలెక్టర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 76 సంవత్సరాలు పూర్తి చేసుకొని నేడు 77వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా కలెక్టరేట్ సిబ్బందికి, ఇతర శాఖల సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేస్తున్నానన్నారు. ఎందరో త్యాగధనులు, అమర వీరుల త్యాగం వలన మన దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనకు మనం గొప్ప రాజ్యాంగాన్ని రచించుకుని ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆత్యున్నతమైన రాజ్యాంగంగా, పెద్ద రాజ్యాంగంగా ఏర్పాటుచేసుకుని ఈ రోజు ప్రపంచ పటంలో అత్యున్నతమైన స్థానంలో ఉన్నామన్నారు. 2047 విజన్ తో భారత దేశం ముందుకు పోతున్నదని, ఆ విజన్‌లో మనం ప్రపంచంలో మొదటి స్థానంలో నిలవాలన్న లక్ష్య సాధనలో దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ మాట్లాడుతూ ఈ రోజు 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెల్పుతూ, మన రాజ్యాంగాన్ని అమలు చేసుకుని నేటికి 76 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 77 సంవత్సరంలోని అడుగుపెట్టామన్నారు. ఈ 76 సంవత్సరాల్లో అనేక రంగాల్లో దేశం గాని, రాష్ట్రంలో గాని, జిల్లాలో గాని అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. మనం ఎన్నో మైలు రాళ్ళను అందుకోవాల్సి ఉందన్నారు. ఆ దిశగా మనమంతా మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, సిపి సుధాకర్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, జిల్లా పౌర సరఫరా అధికారి పద్మశ్రీ, కలెక్టరేట్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## రేణుకదేవికి కలెక్టర్ ప్రశంసపత్రం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 26)

రిజిస్టర్ అప్డేషన్, ఏ డబ్ల్యు సి కి క్రమం తప్పకుండా హాజరు, 100%అన్ లైన్ పనులు పూర్తి, 13 మంది పిల్లల సంరక్షణతో పాటు సమాజంలో చూరుకైన భాగస్వామ్యం అందించడంలో ఉత్తమ ప్రతిభ చూపిన చిన్నగంజాం మండలం పెద్దగంజాం సెక్టార్ అంగనవాడి కార్యకర్త రేణుక దేవి సోమవారం జిల్లా కలెక్టర్ వినోద్ కుమర్ చేతుల మేదగా ప్రశంస పత్రం అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్లలో జరిగిన కార్యక్రమంలో రేణుకదేవికి ఈ అవార్డు దక్కింది.రేణుకదేవికి కలెక్టర్ చేతుల మేదగా ప్రశంస పత్రం పొందడంతో అంగన్వాడీ అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

## జార్జి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 26)

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జార్జి అటానుమస్ ఇంజనీరింగ్ కళాశాలలో జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కళాశాల ప్రధాన ఆచార్యులు సయ్యద్ ఖాసిం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ బాబు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత కళాశాల విద్యార్థినీ విద్యార్థులు జాతీయ గీతాలాపన చేసారు. అనంతరం జాతీయ నాయకులకు పూల మాలల తో ఘన నివాళి అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ జండా ఆవిష్కరణ నిర్వహించగా డీన్ అకడమిక్ వి మస్తానయ్య, వివిధ విభాగాదిపతులు ఏకీభవించారు. కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ ఖాసిం తమ సందేశంలో భారతదేశపు ఔన్నత్యం స్వాతంత్రం ముందు తరువాత పరిణామాలు వివరణాత్మకంగా, భారత రాజ్యాంగం వివిధ దశలు, ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యంలో మంచి ప్రగతిని సాధించాలని, దేశభక్తి కలిగి ఉండాలని తెలియజేశారు. కళాశాల సాంకేతిక సలహాదారు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రతి పౌరుడు రాజ్యంగ ధర్మాన్ని నిర్వర్తిచటానికి పునరంకితం కావాలని, దేశ సమైక్యతను కాపాడటంలో తమదైన పాత్ర పోషించాలని సందేశాన్ని పంపారు. కాడెట్స్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగుర వేసిన గూడూరి ఎరిక్షన్ బాబు






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 26)

యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో 77 వ రిపబ్లిక్ డే వేడుకలు యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎరిక్షన్ బాబు మువ్వెన్నుల జాతీయ జెండా ఎగుర వేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులకు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత తోపాటు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టీడీపీ అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి మాజీ ఎంపీపీ,సర్పంచ్ మూడావత్ మంత్రు నాయక్ కాకర్ల కోటయ్య ,బోగోలు సుబ్బారెడ్డి(రెంటపల్లి) ,మాజీ సర్పంచ్ సత్యనారాయణ గౌడ్ ,వేగినాటి ఆత్మానంద శ్రీనివాస్ ,కొత్తమాసు సుబ్రహ్మణ్యం , గోళ్ల సుబ్బారావు ,తోట మహేష్ నాయుడు పాలడుగు వెంకట కోటయ్య పేరం రమణారెడ్డి కందుల నారాయణ రెడ్డి ,షేక్ మస్తాన్ వలి(మాక్స్ ) షేక్ ఇస్మాయిల్ ,పేరుమాళ్ళ మల్లికార్జున నక్కా రాములు ,కేసనపల్లి మల్లికార్జున ,తోట ఆనంద్ చౌదరి ,నెమలిపురి సురేష్ , మల్లిపెద్ది రామకృష్ణ , వార్డు మెంబర్ చేదూరి కిషోర్,అల్లా మాలిక్ బొందిలి కిషోర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో జెండా ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 26)

త్రిపురాంతకం మండలంలోని స్థానిక శాఖా గ్రంధాలయంలో సోమవారం 77వ గణ తంత్ర దినోత్సవం పురస్కరించుకొని గ్రంధపాలకుడు జి రామాంజి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరిట విద్వేషం కులం పేరిట విధ్వంసం జరుగుతుంటే అవినీతి అందలమెక్కుతుంటే హక్కులు కాలరాస్తుంటే వివక్షత విజృంభిస్తుంటే రాజ్యాంగమే మనకు దస్త్రం, చట్టమే మనకు అస్త్రం అని అన్నారు. ప్రజాస్వామ్యం పరిడివిల్లాలి, భారత రాజ్యాంగం వర్ధిల్లాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్త, శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గొట్టిముక్కుల నాసరయ్య, ప్రవీణ్, హుసేనమ్మ, ఎస్సీ వసతి గృహ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం ఉలవపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో శ్రీ బొల్లినేని సురేష్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో గౌరవ



ఎంపీటీసీ సభ్యులు వాక రాధా మాధవి, దార్ల ఎలమందమ్మ, కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల రెవెన్యూ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)
మండల కేంద్రమైన ఉలవపాడు మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం మండల రెవెన్యూ తహసిల్దార్ టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చేతుల మీదుగా జండా ఆవిష్కరణ చేసి గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి తెలియజేయడం జరిగింది అలాగే రాజ్యాంగ రచనలో భారత రాజ్యాంగ నిర్మాత ఆధునిక భారత పితామహుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి వివరించడం జరిగింది రాజ్యాంగ సభలో అనేకమంది ఉన్నప్పటికీ రాజ్యాంగ భారం మొత్తాన్ని డాక్టర్ బాబాసాహెబ్ మోసారని ఆయన కృషి వల్లే ప్రపంచంలో ప్రత్యేకమైన భారత సామాజిక వ్యవస్థకు అనుకూలమైన సర్వ మానవ సమానత్వాన్ని ప్రబోధించే రాజ్యాంగము భారతదేశానికి అందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు, రేషన్ డీలర్లు, సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 15వ డివిజన్ సచివాలయంలో 77వ గణతంత్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం 15వ డివిజన్‌లో రాంనగర్ సచివాలయంలో జాతీయ జెండా ను కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్, డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ ఎగరవేశారు. స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పోగుల శివ, తెలుగుదేశం సీనియర్ నాయకులు పసుమర్తి హగయారాజ్, నగర కమిటీ సెక్రటరీ యాలటూరి రవి, బూత్ ఇంచార్జ్ లకవరపు అరుణ, ముప్వల పోతురాజు, యాలటూరి వేణు, రాంనగర్, అన్నవరపాడు సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్విస్ విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవం

### జెండా ఆవిష్కరించిన అధినేత సూర్య కల్యాణ్ చక్రవర్తి

### అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)
ఒంగోలులోని క్విస్ విద్యాసంస్థల్లో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి జాతీయ జెండాను ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వికసిత భారత్ లక్ష్యంగా భారత దేశం అభివృద్ధి చెందుతోందని, ప్రతి విద్యార్థి ఆ దిశగా ముందుకు వెళ్లాలని, టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు సాగాలని సూచించారు. దేశ భక్తిని పెంపొందించుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎన్ సీసీ క్యాడెట్ల పరేడ్, అథ్లెట్ల ప్రత్యేక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, క్విస్ ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, వివిధ విభాగాల డీన్ లు, డైరెక్టర్లు, హెచ్ వోడీలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు









(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 26)
ఎందరో మేధావుల కష్టఫలితమే నేటి గణతంత్రం అని బద్వేల్ నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధ అన్నారు. నేడు శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ (అటానమస్) కళాశాలలో నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జెండా వందనం చేసి ప్రసంగించారు. రాజ్యాంగ రచనలో ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేసి ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని తెలిపారు. రాజ్యాంగంలోని హక్కులను సద్వినియోగం చేసుకుంటూ యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రగొల్ల గోపాల స్వామి మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు కోసం బాధ్యతగా వ్యవహరించడమే గణతంత్ర రాజ్యానికి మనం ఇచ్చే గౌరవమని అన్నారు. రక్తదానం అనేది ఒక గొప్ప సేవ అని , మనం ఇచ్చే ఒక యూనిట్ రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడగలదని కళాశాల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ అన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా రక్త ధాన కార్యక్రమం చేపట్టామని ఈ కార్యక్రమం లో 40 మంది చీజజ క్యాడేట్స్ రక్తదానం చేశారని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మనలో మానవత్వాన్ని, సేవాభావాన్ని పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు కౌన్సిలర్ బండి చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ మునేయ్య, బద్వేలు 34 వ వార్డు కౌన్సిలర్ చక్రపాణి ఉమా, కళాశాల ప్రిన్సిపాల్ వినోద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్‌సీసీ ఏఎన్ఓ లెఫ్టినెంట్ టి బాల ఓబులేష్, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ షాహిన, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు, ఫ్లయింగ్ ఆఫీసర్ రఘు, నావెల్ హజమత్ అలీ, గర్ల్స్ చీజజ జూా రాధ పరమేశ్వరి, కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్, డాక్టర్ రామ సుధ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ దేవి అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)



దేశ గౌరవాన్ని, రాజ్యాంగ విలువలను ప్రతిబింబించే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ సీనియర్ ఎముకలు, కీళ్లు, నరములు, కీళ్ల మార్పిడి, యాక్సిడెంట్ & వెన్నెముక శస్త్ర చికిత్సా నిపుణులు, ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చీఫ్ జాయింట్ రీప్లేస్ మెంట్ సర్జన్ డాక్టర్ చాపల వంశీకృష్ణ, సీనియర్ గర్భకోశ ప్రసూతి వైద్య నిపుణులు మరియు హైరిస్క్ ప్రెగ్నన్సీ స్పెషలిస్ట్ డాక్టర్ చాపల శాంత కుమారి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ చాపల వంశీ కృష్ణ మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, పౌరుల కర్తవ్యాలు, దేశాభివృద్ధిలో యువత పాత్ర గురించి ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ జనరల్, ఫ్యామిలీ ఫిజీషియన్ డాక్టర్ సానల ధీరజ్ బాబు, జనరల్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ దోనె సృజన్, న్యూరో డాక్టర్ వలి బాబు, చిన్న పిల్లలు, పురిటి బిడ్డల వైద్య నిపుణులు డాక్టర్ నరహరి వెంకట సుస్మిత, అనస్థీషియా, క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ ముప్పరాజు దీప్తి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్, మేనేజర్ డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, డెంటల్, కాస్మొటిక్ సర్జన్ డాక్టర్ కగ్గా చైతన్య ప్రియ, ఫిజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ పొక్కిన ఏడుకొండలు, సిబ్బంది, స్థానిక సత్యనారాయణపురం ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకలు దేశం పై ప్రేమను, ఐక్యతను మరింత బలపరిచాయని పేర్కొన్నారు.



# దేశ ఐక్యతకు, సమగ్రతకు అందరు పాటుపడాలి

### 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బద్వేల్ ‌ామీజ చైర్మన్ నారిశెట్టి సుప్రజ




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 26)
బద్వేల్ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించి ,జెండా వందనం చేసి ప్రజలందరికీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ సుప్రజ మాట్లాడుతూ పరాయిపాలన నుండి ఎంతో మంది త్యాగధనుల పోరాటం ద్వారా భారతదేశానికి విముక్తి పొంది స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చి, పటిష్టమైన రాజ్యాంగ రూపకల్పన ద్వారా ప్రజలందరికీ స్వేచ్ఛా సమానత్వాన్ని అందించిన రోజు 26 జనవరి 1950 తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం సంతోషమని, ప్రతి పౌరుడు నా దేశం నా బాధ్యత అనే విధంగా దేశాన్ని రక్షించుకోవడం, దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించుకోవడం ద్వారా సమానత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు సెట్టమ్ ప్రతాప్, చిన్ని సుబ్బారావు, శివశంకర్, కుప్పయ్య, నాగరాజు, హుస్సేనమ్మ ,వెంకటసుబ్బయ్య, బొమ్మనా ప్రతుషా, అధికారులు, సిబ్బంది, బీజేపీ నాయకులు రామసుబ్బారెడ్డి, నాగేంద్ర, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఎస్ఎన్‌లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)
స్థానిక ముంగమూరు రోడ్లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాల లో జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1950 జనవరి 26 న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం జనవరి 26 న గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటామని, ఇది ప్రజాస్వామ్య, సార్వభౌమత్వానికి నిదర్శనమని, రాజ్యాంగ విలువలను, స్వేచ్ఛ సమానత్వం, న్యాయ సూత్రాలను ప్రతి భారతీయుడు స్మరించుకునే దినమని ప్రతి భారతీయుడు దేశభక్తిని చాటుకుంటూ ఈ గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలతో మరింత ఆకర్షణీయంగా అలరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ప్రోగ్రాం అధికారి టి రాజేంద్ర బాబు మాట్లాడుతూ గణతంత్ర వేడుకలు సందర్భంగా దేశ ఐక్యత, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలను పాటించాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు పీ నీలిమ, బి శ్యామల, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు శ్రీకాంత్, రాజకుమార్, రాయుడు, నవీన్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు వాడ వాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 26)
దేశవ్యాప్తంగాగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవం బద్వేలు నియోజకవర్గంలోని గోపవరం మరియు బద్వేల్ లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి



జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు దేశానికి స్వతంత్రం తెచ్చి భారతదేశాన్ని ప్రపంచ దేశాలలోకెల్లా గొప్ప ప్రజాస్వామ్య దేశంగా తీర్చిదిద్దేందుకు ఎందరో కృషిచేశారన్నారు. వారి కృషిఫలితమే నేడు దేశం గౌరవ ప్రదంగా విరాజిల్లుతుందన్నారు. ప్రజాస్వామ్యదేశంలో అత్యంత ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం పరిఢవిల్లేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు. భావితరాలకు భారతజాతి ఔన్నత్యంతో పాటు దేశం, దేశభక్తి ప్రాధాన్యతను బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సర్వమత సౌభ్రాతృత్వంతో ప్రజలందరూ అన్నదమ్ముల వలె కలిగి దేశాభివృద్ధికి కషిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేలు తహశీల్దారు ఉదయభాస్కర్రాజు, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది సిబ్బంది. తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఇక గోపవరం తహసిల్దార్ కార్యాలయంలో గోపవరం తహసిల్దార్ త్రిభువన్ రెడ్డి, ఆవిష్కరించగా, కార్బన్ పోలీసుస్టేషన్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన సీఐ లింగప్ప జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. రూరల్ సీఐ క్రిష్ణయ్య రూరల్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మల్లేశ్వరి, ఎస్బీవీఆర్ కళాశాలలో కళాశాల ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి రాజ్యాంగం ప్రాధాన్యతను, పౌరుల హక్కులను, రాజ్యాంగం కల్పించిన హక్కులను విద్యార్థులకు తెలిపారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఆ శాఖ ఏడి కుళాయప్ప చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి సిబ్బందికి గణ తంత్ర దినోత్సవ ప్రాదా తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేలు అర్బన్, రూరల్ ఈఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్థానిక ఎన్జీవో హోంలో ఎన్జీవోల అధ్యక్షులు నరసింహారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం చేశారు. అలాగే పట్టణ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రవైటు పాఠశాలలు, కళాశాలలో గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించగా ఆయా కార్యాలయా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో జిల్లాను ముందుకు తీసుకెళ్ళేలా చర్యలు

## గణతంత్ర వేడుకల్లో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు























**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 26)**

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధంగా అమలు చేస్తూ అన్ని రంగాల్లోనూ జిల్లాను ముందుకు తీసుకువెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మార్కాపురంలోని ఎస్వికెపి కళాశాల మైదానంలో జరిగిన 77వ గణతంత్ర దిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన ఓపెన్ టాప్ వాహనంలో మార్కాపురం డిఎస్పీ ఉప్పుటూరి నాగరాజుతో కలిసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజానీకాన్ని ఉద్దేశించి జాయింట్ కలెక్టర్ ప్రసంగించారు. జిల్లాలోని వనరులను సమర్ధంగా వినియోగించి వచ్చే ఐదేళ్లలో 15% వృద్ధిరేటుతో జిల్లాను అభివృద్ధి పథంలో నడపడంపై దృష్టి సారించినట్లు చెప్పారు. పేదరిక నిర్మూలన దిశగా, ప్రజలను విలువైన ఆస్తులుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ-4 పథకం ద్వారా మార్కాపురాన్ని పేదరికం లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( మీకోసం ) కార్యక్రమాన్ని సమర్ధంగా నిర్వహిస్తూ రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు. రైతులకు వెన్నుదన్నుగా నిలిచేలా భూసార పరీక్షల నిర్వహణ, రాయితీపై విత్తనాల సరఫరా, రైతు విశిష్ట సంఖ్య నమోదు, ఎరువులు సరఫరా, ‘ అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ ‘ , సిసిఆర్సి కార్డులు మంజూరు, వ్యవసాయ యాంత్రీకరణ, కిసాన్ డ్రోన్స్ వంటి వాటికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. బిందు సేద్యం ద్వారా ఉద్యాన పంటలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. గృహ నిర్మాణాలు, స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాల మంజూరులో ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ హాస్టళ్ళలో మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు వివరించారు. బాలలు, మహిళల ఆరోగ్యం, భద్రతకు, యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు, మానవ వనరుల అభివృద్ధికి నిరంతర చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ స్థానికంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు చెప్పారు. ఈ దిశగా మార్గ నిర్దేశం చేస్తున్న గౌరవ ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ, సహాయ సహకారాలు అందిస్తున్న అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

### ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అందిస్తున్న పౌర సేవలను తెలియజేసేలా వ్యవసాయ, ఉద్యాన, విద్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (వెలుగు), వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్ - గ్రామ, వార్డు సచివాలయాలు, పశు సంవర్ధక - మత్స్య శాఖ, డ్వామా, ఏపీఎస్ఆర్టీసీ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనకు గాను పంచాయతీ రాజ్ శాఖకు మొదటి బహుమతి, డ్వామా శాఖకు ద్వితీయ బహుమతి, వ్యవసాయ - ఉద్యానవన శాఖకు తృతీయ బహుమతి లభించాయి. ఏపీఎస్ ఆర్టీసీకి కన్సోలేషన్ బహుమతి వచ్చింది.

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఈ వేడుకలలో 17 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ ప్రదర్శనలకుగాను అన్ని బృందాలకు జాయింట్ కలెక్టర్ బహుమతులు ఇచ్చారు.

### ప్రభుత్వ పథకాలు తెలిపేలా స్టాల్స్

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరించేలా వ్యవసాయ, జల వనరులు, గ్రామీణ నీటిపారుదల, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ), గనులు - భూగర్భ శాఖ - జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ( వెలుగు ), మహిళాభివృద్ధి - శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ ( పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రెవెన్యూ క్లినిక్ ), ఉద్యాన శాఖ - మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ , పశుసంవర్ధక శాఖ, అటవీ శాఖ, విద్యాశాఖ ( పురాతన నాణెములు - పోస్టల్ స్టాంపులు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్)లు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి. జాయింట్ కలెక్టర్, డి.ఎస్.పి, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ వీటిని సందర్శించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రజలు కూడా ఆసక్తిగా వీటిని తిలకించారు. ఈ స్టాల్స్ ఏర్పాటుకు గాను గ్రామీణ నీటిపారుదల శాఖకు ప్రధమ, అటవీశాఖకు ద్వితీయ, గనులు - భూగర్భ శాఖకు తృతీయ బహుమతులు వచ్చాయి. స్టాల్స్ ఏర్పాటుచేసిన ఇతర అన్ని శాఖలకు కూడా బహుమతులను ప్రధానం చేశారు.

### ఎస్‌హెచ్‌జిలకు ఆర్థిక సహాయం

మెరుగైన జీవనోపాధి కోసం స్వయం సహాయక సంఘాల మహిళలకు కూడా సందర్శన సమయంలో బ్యాంకు రుణాల మంజూరు చెక్కులను జాయింట్ కలెక్టర్, డి.ఎస్.పి, డీఎఫ్ఓ పంపిణీ చేశారు. మెప్మాలో 45 సంఘాలకు రూ.20.07 కోట్లను ఇచ్చారు. డిఆర్డిఏలో 111 మంది సభ్యులకు ఉన్నతి పథకంలో రూ.69 లక్షలు, స్త్రీ నిధి సహకారంతో 491 గ్రూపులకు రూ.19,57,60,000, సామాజిక పెట్టుబడి నిధి ( సీ.ఐ.ఎఫ్. ) ద్వారా 462 గ్రూపులకు రూ.6.06 కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

### సేవలకు ప్రశంసాపత్రాలు

తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మొత్తం 255 మందికి ప్రశంసా పత్రాలను జాయింట్ కలెక్టర్ ప్రదానం చేశారు. పోలీస్ పరేడ్ నిర్వహించిన ఎన్.సీ.సీ. విద్యార్థులకు కూడా ప్రశంస పత్రాలను ఇచ్చారు. ఈ వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాల మురళీ కృష్ణ, ఇతర నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

### “ స్వాతంత్ర్య ” కుటుంబాలకు సన్మానం

కొనకనమిట్ల మండలం మునగపాడు గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కైపు వీరారెడ్డి కుమారుడు, కోడలు కైపు వెలుగొండారెడ్డి, ఇందిరమ్మ దంపతులను, కంభం మండలం తురిమెళ్ళ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు బెల్లంకొండ వెంకట రంగయ్య కుమారుడు రిటైర్డ్ హెడ్‌మాస్టర్ బెల్లంకొండ సాయిబాబును జాయింట్ కలెక్టర్, డీఎస్పీ, డీఎఫ్ఓ, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి గౌరవించారు. ఈ వేడుకల్లో మార్కాపురం ఇంచార్జ్ సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్లోనూ...

దీనికి ముందుగా కలెక్టరేట్లోనూ గణతంత్ర దిన వేడుకలు జరిగాయి. జాయింట్ కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అధికారులు, సిబ్బందికి గణతంత్ర దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా ఆల్ఫా స్కూల్‌లో గణతంత్ర వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 26)**

పట్టణంలోని విశ్వనాథపురంలోని ఆల్ఫా స్కూల్‌లో 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు గౌరవ మర్యాదలతో అలాగే గౌరవ శ్రద్ధాసక్తులతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వేల్పుల వెంకట్ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ప్రదర్శించబడిన అనేక సాంస్కృతి కార్యక్రమాలు అలాగే విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రసంగాలు మరియు దేశభక్తి కార్యక్రమాలు ఎంతో చక్కగా అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అనేక పోటీలలో విజేతలైన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వేల్పుల వెంకట్ గారు మాట్లాడుతూ విద్యార్థులు మన దేశం పట్ల గౌరవ మర్యాదలు అలాగే భక్తి శ్రద్ధలను పెంపొందించుకోవాలని, మన భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను మరియు విశిష్టతను ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని, రాజ్యాంగ పీఠికలలోని ప్రతి అంశం గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలని అలాగే తమ విద్యార్థి జీవితంలో అనేక ఉన్నత శిఖరాలను అధిరోహించడం ద్వారా దేశభక్తిని, అలాగే దేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పటానికి విద్యార్థి జీవితం ఎంతో గొప్ప అవకాశం అని, అలాగే విద్యార్థులు తమ దేశం పట్ల తల్లిదండ్రుల పట్ల గురువులు పట్ల గౌరవమర్యాదలను కలిగి ఉండాలని, సమాజంలో ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని తమ విలువైన సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అలాగే పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు అలాగే వారి తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భీమవరం పంచాయతీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)**

మండల పరిధిలోని భీమవరం గ్రామపంచాయతీ నందు సోమవారం సర్పంచ్ మేడిది రాజమ్మ అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ, 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ పంచాయతీ కార్యదర్శిచే ఆవిష్కరించడం జరిగినది. అలాగే అంబేద్కర్ మరియు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ఆ గ్రామసభలో శానిటేషన్ సంబంధించి క్లాప్ మిత్రులకి శాలువాలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు గ్రామ సర్పంచ్ అయిన మేడిది రాజమ్మ, పంచాయతీ సెక్రటరీ ఏ అంజయ్య, ఇరిగేషన్ ప్రెసిడెంట్ జాజుల రవి, గణపతిరాజు వెంకట చలపతిరావు, కాకర్లపూడి వెంకటరామరాజు, మల్లవరపు కోటిరెడ్డి, జనసేన అధ్యక్షులు కేశవరపు. లక్ష్మణ్, గ్రామ సచివాల సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, పొదుపు వివోలు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 26)**

77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లోగల భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత నేతలు సింగా ప్రసాద్, తూమటి చెన్నకేశవులు, తూమటి రాంబాబు, మంద జాన్, ముటుకూరి యల్లయ్య, చిరదల నాసరుబాబు, మంద ఆవులయ్య , తదితరులు పాల్గొన్నారు.

## సివియన్ క్లబ్‌లో జాతీయ పతాకావిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)

సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1927లో సివియన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ కార్యదర్శిగా ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వ్యవహరించటం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఈదుపల్లి గురునాధరావు కార్యదర్శి కోడూరి రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రామిరెడ్డి నితిన్ రాజ్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ తోట సాయి నవీన్, కోశాధికారి ఆరిగ వీర ప్రతాప్, కార్యవర్గ సభ్యులు ఉన్నవ శేషుబాబు, కరేటి కిరణ్ బాబు,యామల బాలకృష్ణ, చక్కా రామకృష్ణారావు, జల్లిపల్లి పూర్ణచంద్రరావు, తోట శ్రీధర్ బాబు, క్లబ్ సీనియర్ సభ్యులు చిల్లర సుబ్బారావు, దేవరశెట్టి సింగయ్య, మిడసల మల్లికార్జున రావు, కుర్రా ప్రసాద్ బాబు, సంత వేలూరి కోటేశ్వరరావు వేముల సాంబమూర్తి, పెంద్యాల సాయి విజయలక్ష్మి, సుహాసిని, రైల్వే నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 26)

77వ గణతంత్ర దినోత్సవము వేడుకలు చీమకుర్తి పురపాలక సంఘం ఆవరణలో మున్సిపల్ కమిషనర్ వై రామక్రిష్ణయ్య చే జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 1947 సంవత్సరంలో మనకు స్వాతంత్రం వచ్చిన సమగ్ర పరిపాలనకు చట్టాలు



రూపొందించుకొని ,సంపూర్ణంగా పరిపాలించుకునేందుకు వీలుగా ఒక చట్టబద్ధమైన రాజ్యాంగం తయారు చేసుకొని అది అమలు చేసుకున్న రోజుగా ఈరోజును జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ గోపువరపు రాజ్యలక్ష్మి, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు టి బాబురావు, బి వెంకటరావు, పాటిబండ్ల గంగయ్య, గోరంట్ల అంజనీ దేవి, గొల్లపూడి రమాదేవి, కో ఆప్షన్ సభ్యులు రజియా సుల్తానా, పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, కాట్రగడ్డ రమణయ్య, కందిమళ్ళ గంగాధర్‌రావు, గొల్లపూడి కోటేశ్వరరావు, సూరంపల్లి హనుమంతరావు, చీమకుర్తి విశాల పరపతి సంఘం ఛైర్మన్ పునాటి వెంకటరావు, అవనిగడ్డ శేషయ్య, బిజెపి నాయకులు శంకర్, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్‌టిప బద్వేల్ మండల కమిటీ ఏకగ్రీవం




(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 26)

నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (ఎన్‌టిఏ) బద్వేల్ మండల కార్యవర్గాన్ని రీజియన్ కార్యాలయం బద్వేలులో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని రాష్ట్ర నాయకులు రవి శంకర్ సోమవారం తెలిపారు. ఈ మండల కమిటీని ఎన్నుకొనుటకు పరిశీలకులుగా జిల్లా గౌరవాధ్యక్షులు కూరాకు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ బద్వేల్ మండల అధ్యక్షులుగా ప్రాథమిక పాఠశాల ఎల్లుగారి పల్లెలో పనిచేస్తున్న ఎస్ డి ఆనంద్ ను, ప్రధాన కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల శంకరాపురంలో పనిచేస్తున్న సగల నాగరాజును, ఆర్థిక కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల తిరువెంగళాపురం లో పనిచేస్తున్న మీసాల వెంకటేశ్వర్లు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనంద్,నాగరాజు మాట్లాడుతూ మండలంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు పని చేస్తామని అలాగే మండలంలోని విద్యాభివృద్ధికి తోడ్పడుతామని తెలిపారు. ఉపాధ్యాయుల మండల, జిల్లా స్థాయి లో ఉపాధ్యాయుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు.అలాగే ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలను, ఆర్థిక ప్రయోజనాలను జిల్లా, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లి సాధించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఏ నాయకులు సుబ్బరాయుడు, రవి, మల్లికార్జున, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడదాం

### మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, జనవరి 26)



రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరం పాటుపడదామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడు క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి జాతీయ జెండా ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సర్వసత్తాక, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిన ఈ శుభ దినోత్సవాన ప్రజలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు. మనల్ని మనం పాలించుకునేందుకు రూపొందించుకున్న రాజ్యాంగం నేడు అమల్లోకి వచ్చిన రోజు. డా. బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ సభ మనకు ఇచ్చిన రాజ్యాంగం.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి పునాదులు వేసింది. ప్రతిఒక్కరూ రాజ్యాంగ విలువలు కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలి.ఎందరో మహానుభావులు ప్రాణాలు పణంగా పెట్టి దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చారు. జగన్ కి ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకే రాష్ట్రం 30 ఏళ్ళు వెనక్కి వెళ్లింది. నేడు కూటమి పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమ పాలనతో పాటు రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని మంత్రి స్వామి అన్నారు.

# సందడి చేసిన ఎట్ హోం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 26)



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు సోమవారం సాయంత్రం నిర్వహించిన ' ఎట్ హోం ' కార్యక్రమం సందడిగా జరిగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, బి ఎన్ విజయకుమార్, నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ షేక్ రియాజ్, జిల్లా జడ్జి జస్టిస్ రాజా వెంకటాద్రి, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులను, అధికారులను జిల్లా కలెక్టర్ స్వయంగా పలకరించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి స్వయంగా పాటలు పాడి ఉత్సాహపరిచారు. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే జిల్లా స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా గడిపారు.



# సందడిగా ' ఎట్ హోం '

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 26)



నిత్యం పని ఒత్తిడిలో ఉండే అధికారులు కాసేపు ఉల్లాసంగా గడిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ' ఎట్ హోం ' తేనీటి విందు కార్యక్రమం దీనికి వేదికగా నిలిచింది. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. కళాకారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో పలువురు అధికారులు కూడా పాటలు పాడి సందడి చేశారు. విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ తేనీటి విందులో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుమల అశోక్‌రెడ్డి, ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి, డీఎస్పీ యు నాగరాజు, టీడీపీ యర్రగొండపాలెం ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. సమన్వయంతో పని చేస్తూ జిల్లా అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





## బహిరంగంగా మద్యం తాగుతున్న ప్రదేశాల పై పోలీసులు దాడులు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)

మండలం లోని రామాయపట్నం రిసార్ట్, పాత బంగ్లా వద్ద, బీచ్ వద్ద బహిరంగంగా మద్యం తాగుతున్న ప్రదేశాలపై సోమవారం రోజున ఉలవపాడు పోలీసులు దాడులు నిర్వహించారు. బహిరంగంగా మద్యం తాగే ప్రదేశాలను స్థానికుల సాయంతో శుభ్రం చేయించి తగలబెట్టించడం జరిగింది. రామాయపట్నం బీచ్ పరిసర ప్రాంతాలు, పాత బంగ్లా, అటవీ ప్రాంతాల్లో ఎవరైనా మద్యం తాగి పట్టుపడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతూ స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తుంటే స్థానిక పోలీసులకు లేదా డైల్ - 112 కి సమాచారం ఇవ్వగలరు. ఉలవపాడు ఎస్ఐ డి. సుబ్బారావు తెలిపారు.

## ఉత్తమ రిజిస్టార్‌గా నీరజ





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 26)

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో స్థానిక ఎస్వికేపి డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవలు అందించినందుకు పొదిలి సబ్ రిజిస్టార్ వి నీరజకు జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతులమ మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అదే విధంగా మార్కాపురం సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఏ రవి కూడా ఉత్తమ సేవలు అందించినందుకు గాను జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ రిజిస్టార్ గిరిజ, తదితరులు పాల్గొన్నారు.



# హనుమంతరావుకు ఘన సత్కారం

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 26)

కవయిత్రి మల్ల సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ గానుగపెంట హనుమంతరావుని సోమవారం బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ ఘనంగా సత్కరించారు. బద్వేలు కీర్తిని జాతీయ స్థాయికి తీసుకు వెళ్లిన విద్యావేత్త హనుమంతరావు అని కొనియాడారు. గణతంత్ర వేడుకలలో భాగంగా నిర్వహించిన ఈ వేడుకలలో తహసిల్దార్ ఉదయభాస్కరరాజు, రూరల్ పోలీసు సిఐ కృష్ణయ్య, ఏవోలు ప్రసంగిస్తూ హనుమంతరావు రెండుసార్లు భారత రాష్ట్రపతులతో పురస్కారాలను స్వీకరించి, మహా కవయిత్రి మొల్ల సాహిత్య పీఠాన్ని స్థాపించి, వేలాది సాహిత్య సభలను నిర్వహించిన సహృదయ శీలి అని కొనియాడారు. అంతకుముందు వైభవంగా నిర్వహించిన గణతంత్ర వేడుకలలో, విద్యార్థిని విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ప్రజలకు ఉత్తమ సేవలందించిన రెవెన్యూ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను ఆర్డిఓ ప్రధానం చేశారు.

# ఉత్తమ సేవలకు సత్కారం









(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 26)

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో స్థానిక ఎస్వికేపి డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవలు అందించినందుకు పొదిలి మండలం వెలుగు డిఆర్డిఏలో రామాపురం క్లస్టర్ సిసి కె వెంకటరెడ్డి ఉత్తమ సీసీగా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు వెలుగు డిఆర్డిఏ ఎపిఎం గోపాలకృష్ణ, సీసీలు, ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు. అదే విధంగా పొదిలి రెవెన్యూ కార్యాలయ పరిధి లోని పొదిలి సచివాలయం 5 వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న సి హెచ్ వెంకట సురేష్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. మార్కాపురం నియోజకవర్గ ఇంటెలిజెన్స్ అధికారి సయ్యద్ అమీర్‌కు జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం డిఎస్పీ యు నాగరాజులు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మార్కాపురం ఉపవిద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాసులుకు జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందించారు.

## స్వాతంత్ర సమరయోధుల పోరాటాల ఫలితమే దేశ ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)



స్వాతంత్ర సమరయోధుల పోరాటాల ఫలితమే నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే



దామచర్ల పాల్గొన్నారు. మేయర్ గంగాడ సుజాత, కమీషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లతో కలసి అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలల వేసి నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా త్రివిధ దళాలలో పనిచేసిన వారిని ఎమ్మెల్యే దామచర్ల సత్కరించారు. అనంతరం పారిశుద్ధ కార్మికులకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, ఎంఈ యేసయ్య, మెడికల్ ఆఫీసర్ వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ స్టాల్‌గా గ్రామీణ నీటిపారుదల శాఖ జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ప్రథమ బహుమతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 26)

ఉత్తమ స్టాల్‌గా గ్రామీణ నీటిపారుదల శాఖ ఎంపికైంది. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మార్కాపురం పట్టణంలోని ఎస్వికెపి డిగ్రీ కళాశాలలో వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను వివరించేలా వ్యవసాయ, జల వనరులు, గ్రామీణ నీటిపారుదల, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ), గనులు - భూగర్భ శాఖ - జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ( వెలుగు ), మహిళాభివృద్ధి - శిశు సంక్షేమ శాఖ, రెవెన్యూ ( పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, రెవెన్యూ క్లినిక్ ), ఉద్యాన శాఖ - మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ , పశు సంవర్ధక శాఖ, అటవీ శాఖ, విద్యాశాఖ ( పురాతన నాణెములు - పోస్టల్ స్టాంపులు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ )లు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి. జాయింట్ కలెక్టర్, డి.ఎస్.పి, డీఎఫ్ఓ అబ్దుల్ రవూఫ్ వీటిని సందర్శించారు. ఈ స్టాల్స్ ఏర్పాటుకు గాను గ్రామీణ నీటిపారుదల శాఖకు ప్రథమ బహుమతి లభించింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు సంబంధిత శాఖ ఈఈ, సిబ్బందికి అవార్డును అందజేశారు.

## ప్రజల ప్రేమాభిమానాలు, ఆప్యాయతలే నా బలం ఎమ్మెల్యే ఏలూరి



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జనవరి 26)

తన పుట్టినరోజును పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి లభించిన స్పందన నాకు ఎనలేని సంతృప్తిని ఇచ్చింది. ఊరువాడ సంబరాలుగా ఈ కార్యక్రమాలు నిర్వహించి, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, పాఠశాలల్లో అన్నదానం, పుస్తకాల పంపిణీ, వస్త్ర దానం, పండ్ల పంపిణీతో పాటు పలుచోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న యువతతో పాటు, ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజల ప్రేమాభిమానాలు, ఆప్యాయతలే తనకు బలమని, ప్రజల సేవే తన జీవిత లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్న ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 26)

మార్కాపురం జిల్లా కేంద్రంలోని ఎస్వికెపి డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర వేడుకలలో యర్రగొండపాలెం మండల విద్యాశాఖ అధికారి పి ఆంజనేయులు ఉత్తమ ఎంఈఓగా ఎంపికయ్యారు. జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రసంశా పత్రం అందుకున్నారు. ఉత్తమ ఎంఈఓ గా అవార్డు తీసుకున్న సందర్భంగా మండలంలో ఉన్న ఉపాధ్యాయులు అందరూ ఆంజనేయులకు అభినందనలు తెలిపారు.

## చీమకుర్తి రాయన్ ఇంటర్నేషనల్ (అపెక్స్ క్యాంపస్) స్కూల్‌లో ఘనంగా రిపబ్లిక్ డే ఉత్సవాలు







(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 26)

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చీమకుర్తి పట్టణంలోని రాయన్ ఇంటర్నేషనల్ (అపెక్స్ క్యాంపస్ నందు) కరస్పాండెంట్ డాక్టర్ సిఎస్ఆర్ ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం, విద్యార్థులచే ర్యాలీ, పలు సాంస్కృతిక కార్యక్రమాల నృత్య ప్రదర్శన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జెండా వందనం అనంతరం పట్టణం లో ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీ కార్యక్రమం లో ప్రకాశం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు. ర్యాలీలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 26)



శనివారం 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తాసిల్దార్, ప్రజా పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పోలీస్ స్టేషన్‌లో మండలంలోని అన్ని కార్యాలయం, పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో డాక్టర్ పి సుజాత మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం, మన దేశం యావత్ ప్రపంచానికి ప్రజాస్వామ్య విలువలను అందించడంలో అగ్రరాజ్యంగా నిలిచింది అనడంలో ఎలాంటి సందేహం లేదని తెలిపారు. అనంతరం జండా వందనం చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి పుల్లారావు, ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పథకం అందుకున్న డ్వామా ఇన్‌ఛార్జి పిడి జి కె నిర్మలా దేవి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 26)

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో స్థానిక ఎస్వికేపి డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం జరిగిన 77వ గణతంత్ర వేడుకల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను మార్కాపురం జిల్లా డ్వామా ఇన్‌ఛార్జి పిడి జి కె నిర్మలా దేవి జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా నీటియాజమాన్య సంస్థ తరుపున నిర్వహించిన శకటానికి ద్వితీయ బహుమతి లభించింది. అందుకు గాను ద్వితీయ బహుమతిని సైతం జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఆమె అందుకున్నారు. ఈ సందర్భంగా మార్కాపురం జిల్లా సిబ్బంది ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## రైతులకు యూరియా పంపిణి చేపట్టిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 26)

బి కోడూర్ మండలం పాయలకుంట్ల గ్రామ రైతుసేవ కేంద్రంలో రైతులకు యూరియా పంపిణి కార్యక్రమంలో పాల్గొని , ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులు అందరు వినియోగించుకోవాలని, వ్యవసాయ సిబ్బంది, రైతులకు అవగాహన పొందే విధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ తాసిన్, రైతులు , బీజేపీ నాయకులు రవిచంద్ర , నాగేంద్ర, రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ ప్రతాప్, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం అజేయం
# మనువాదం పై పోరాడకపోతే బహుజనులకు బానిసత్వమే
# 77వ అంబేద్కర్ రిపబ్లిక్ వేడుకలలో దళిత నేత నీలం






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**
అంబేద్కర్ రాజ్యాంగం అజెయమని మోడీ, కూటమి ప్రభుత్వాల మనువాదం పై పోరాడకుంటే బహుజనులకు బానిస సంకెలే అని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రం ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక హెచ్‌సిఎం కాలేజీ వద్ద వున్న అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ 77వ రిపబ్లిక్ డే సందర్భంగా మాల మహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్రం మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలకు దండలు వేస్తూ దండాలు పెడుతూ అంబేద్కర్ రాజ్యాగానికి మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు తుట్లు పొడుస్తున్నారన్నారు. లౌకిక ఘనతంత్ర దేశంలో మతం పేరుతో మంటలు పెడుతూ సనాతన దర్మం పేరిట దళిత ముస్లిం క్రిస్టియన్ ల జీవించే హక్కులు కలరస్తున్నారనిన్నారు. కంప్యూటర్ యుగంలో కూడా కులావివక్ష అంటరానితనం కేంద్రంలో వుండే మోడీ, రాష్ట్రంలో వుండే కూటమి ప్రభుత్వాలు పోటీ పడి పాటిస్తున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 1942-46 మధ్య బ్రిటిష్ ప్రభుత్వంలో లేబర్ కమిషన్ నెంబర్‌గా ఉండి ప్రవేశ పెట్టిన కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం ఏప్రిల్ ఒకటి నుండి ఒకటి నుండి లేబర్ కోడ్ పేరుతో కోడి పేరుతో కార్మికులను బానిసలుగా చేస్తుందన్నారు భారతదేశ వ్యాప్తంగా కార్మికులకుఈ నేను పెట్టుకుంటే హక్కు లేకుండా సమ్మె చేసే హక్కు లేకుండా ఎనిమిది గంటల పని 12 గంటలకు పెంచుతూ మోడీ ప్రభుత్వం భారత దేశ కార్మిక వర్గమైన ఎస్సీ ఎస్టీ బీసీలను కడుపు కొడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలు కూటికి ఉపయోగపడే ఉపాధి హామీ పథకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని అనటం బిజెపి ప్రభుత్వ పేద ప్రజల వ్యతిరేక మనువాద చర్య అని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 77 సంవత్సరాలైనా ఎస్సీ ఎస్టీ బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా అగ్రకులాల ప్రయోజనాల కోసం ఎకనామికల్ ఏక సెక్షన్ పేరుతో ఈ డబ్ల్యూ ఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు మోడీ ప్రభుత్వం దారాదత్తం చేయటం మోడీ ప్రభుత్వ ఆధునిక మనువాదం అన్నారు. రాష్ట్రంలో మోడీ ప్రభుత్వంతో పోటీపడి సనాతన కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు కేటాయించటం ఎస్సీ ఎస్టీ బీసీ మెడికల్ విద్యార్థులకు మెడికల్ సీట్లు లేకుండా చేయడమే అన్నారు. 77 ఏళ్ల గణతంత్ర రాజ్యంలో సాగుభూమి, స్మశాన భూమి కూడా లేక రాజధాని ప్రాంతంలోనే మంచినీరు కలుషితమై 30 మంది దళితులు దళితులు అకాల మరణం అకాలంగా మరణించారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎస్సీ ఎస్టీ బీసీలకు సబ్సిడీ రుణాలు కూడా ఇవ్వకుండా బిజెపి కూటమి ప్రభుత్వాలు ఆర్థిక అణిచివేత కొనసాగిస్తున్నారన్నారు దేశవ్యాప్తంగా దళితులపై దాడులు యదేచిగా పెరిగి అంటరానితనం మతోన్మాదం మనువాదం సనాతన ధర్మం చేస్తున్నారన్నారు అంబేద్కర్ రాజ్యాంగ హక్కులపై దళిత బహుజనులు పోరాడుకుంటే మరలా బానిసత్వంలోకి వెళ్లటమేనన్నారు ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు రవి మిట్నర్సుల శాంత మాల మహానాడు నాయకులు ఏలూరు శీను దేవరపల్లి రమణయ్య, దళిత దళిత సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పత్రా బంగారం తదితరులు ఉన్నారు.

## ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న మెట్టు లక్ష్మీదేవి



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 26)**
మార్కాపురం జిల్లా కేంద్రంలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పెద్దారవీడు మండలం



దేవరాజు గట్టు గ్రామం సర్పంచ్ మెట్టు లక్ష్మీదేవికి జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు చేతుల మీదుగా మండలంలోని ఉత్తమ సర్పంచ్ అవార్డు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె జాయింట్ కలెక్టర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. ఆమె భర్త మెట్టు శ్రీనివాసరెడ్డి, పెద్దారవీడు మండల టిడిపి మండల కన్వీనర్‌గా పనిచేస్తూ మండలం, గ్రామంలో పేద ప్రజలకు సహాయం చేయడంలో ఏమాత్రం వెనుకాడాడని గ్రామస్తులు తెలియజేడంతో సర్పంచ్‌ని జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## హర్ష ప్రీతం దేవ్ కుమార్ సేవలకు ప్రశంసలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 26)**
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజబాబుచే అభినందనలు పొందిన డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. వారికి ప్రశంస మెరిట్ సర్టిఫికేట్‌ను అందజేశారు. హర్ష ప్రీతం దేవ్ కుమార్ చేసే సేవలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెట్లను నాటడం పెంచడం, రక్తదాన శిబిరాలను నిర్వహించడం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో పాల్గొనడం, ఎయిడ్స్ ర్యాలీని నిర్వహించడం ప్లాస్టిక్ నిర్మూలన వాతావరణ కాలుష్య నిర్మూలనకు ర్యాలీని నిర్వహించడం, యువత మత్తు పానీయాలకు లోనవ్వకుండా చైతన్య ర్యాలీని నిర్వహించడం అనేక ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారానే సామాజిక చైతన్యం కలుగుతుందనే డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ పేర్కొన్నారు.

## కేజీఎఫ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా ఏలూరి పుట్టినరోజు వేడుకలు

రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొన్న తెలుగు యవత








**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 26)**
పర్చూరు నియోజకవర్గ శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు జన్మదిన వేడుకల్లో భాగంగా మండలంలో సంతరావూరు గ్రామంలో కేజీఎఫ్ గ్రూప్ ఆధ్వర్యంలో తెలుగు యవత పర్యవేక్షణలో సోమవారం మెగా రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భారీ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ఏలూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీరాల బ్లడ్ సెంటర్ ఏరియా హాస్పిటల్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం గ్రామ యవత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సంతరావురు గ్రామ తెలుగు యవత మరియు కేజిఎఫ్ గ్రూప్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ నిర్వహించారు. చివరిగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేజిఎఫ్ గ్రూప్ ఫౌండర్ శేఖర్, తెలుగు యవత సభ్యులు,టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 26)**
మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మి సుధారాణి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను పరిరక్షించుకొంటూ దేశాభివృద్ధిలో విద్యార్థులందరూ భాగస్వాములు కావాలని అదే అమరవీరులకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. హిస్టరీ అధ్యాపకులు సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగ రచనా క్రమాన్ని వివరించారు. మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఎందరో అమరవీరుల త్యాగఫలమని వారి స్ఫూర్తితో విద్యార్థులు సమాజాభివృద్ధి పాటుపడాలని కోరారు. తర్వాత వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా ఎట్ హోం




**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 26)**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ బంగ్లాలో ఎట్ హోమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేసే మహత్తర పర్వదినమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





## దాతల సహకారం మారవలేనిది





**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 26)**
మండలంలోని రాజుబంగారుపాలేం గ్రామ జేడ్పి హైస్కూలు నందు 77 గణతంత్ర వేడుకలు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దాత ముసుమురి నాగేశ్వరరావు పాఠశాల విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయ్యటానికి రూ.15 వేలు విలువ చేసే 100 పేట్లు, 200 గ్లాసులు బహుకరించారు. గణతంత్ర దీనోత్సవం సందర్భంగా జరిగిన అటల పోటీల్లో విజేతలకు దాత అక్కల సుబ్బారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్ఎస్‌వి పోతురాజు ఆధ్వర్యంలో దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాద్యాయలు అర్ శ్రీనివాసరెడ్డి, బివి శ్రాస్త్రి, సీతాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ రెవెన్యూ సేవలకు ప్రభాకరరావుకి కలెక్టర్ ప్రశంసపత్రం



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 26)**
జిల్లాలో రెవెన్యూ సేవలు అందించటంలో ఉత్తమ ప్రతిభ చూపిన మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు సోమవారం కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బాపట్లలో జరిగిన కార్యక్రమంలో ప్రభాకకరావు కు ఈ అవార్డు దక్కింది. తహశీల్దార్ ప్రభాకరరావుకి ఉత్తమ ప్రశంసపత్రం అందుకున్న సందర్భంగా మండలంలోని అధికారులు, రెవెన్యూ సిబ్బంది అయనను అభినందించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com